




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 324 | గురువారం 9 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 324 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 9 THURSDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00


# ఆక్రమణల పై ఉక్కుపాదం మోపిన వేగేశన

## ఎన్నాళగానో ఎదుర్కొంటున్న మార్కెట్ సమస్యకు ప్రక్షాళన

## ఇకపై మార్కెట్ లో మూడు విభాగాలుగా కూరగాయల విక్రయాలు





రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 08 : స్థానిక పురపాలక సంఘ పరిధిలోని యన్.టి.అర్ కూరగాయల మార్కెట్ ను బుధవారం ఉదయం శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి, పట్టణ సి.ఐ అహ్మద్ బాషా మరియు పురపాలక సిబ్బంది తో కలిసి అకస్మాతుగా పరిశీలించారు. మార్కెట్ భవన సముదాయము ను దాటి బయటకు అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని గుర్తించారు, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే జే.సి.బి సహాయం తో ఆక్రమణ లన్నిటినీ తొలగింపచేశారు. మార్కెట్ లోపల ఉన్న షాపులన్నింటినీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ రైతు బజార్ బయట మరియు మార్కెట్ పరిసరాల బయట రోడ్ల పై వ్యాపార విక్రయాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. హోల్ సేల్ వ్యాపారస్తులకు జి.బి.సి. రోడ్డులో గల విలియంబుత్ కాలేజ్ దగ్గరలోని ప్రభుత్వ స్థలమును పరిశీలించామని, దానిని చదును చేసి కూరగాయల హోల్ సేల్ వ్యాపారులకు అందుబాటులో ఉంచేలా కమీషనర్ ను ఆదేశించామన్నారు. ఆ ప్రాంతం లో హోల్ సేల్ వ్యాపారులకు కేటాయించిన స్థలము పోను మిగిలిన స్థలములో హోలేసేల్ వ్యాపారులకు కూరగాయలు సరఫరా చేయు వాహనములు నిలిపుకోనుతకు వసతులు ఏర్పాటుచేయనున్నట్లుగాను అదేవిదముగా ఆక్కడి షాపులలో కేవలం హోల్సేల్ గా మాత్రమె విక్రయాలు జరిపిలా



చెర్యలు తీసుకుంటామని ఆన్నారు. రిటేల్ వ్యాపారులు మాత్రమే



మార్కెట్ షాపులలో విక్రయాలు జరిపేలా, మార్కెట్ కు వెలుపల గానీ బయట రోడ్డుపై గానీ ఎవ్వరూ కూరగాయల విక్రయాలు జరపకుండా తగు చెర్యలు తీసుకుంటామని, బయటి ప్రాంతం మొత్తం వాహనాల పార్కింగ్ కే పరిమితమయ్యేలా చెర్యలు తీసుకుంటామని తెలిపారు, దళారులు లేకుండా నేరుగా రైతులే నేరుగా కూరగాయలు విక్రయించుకునే అవకాశం కల్పించడమే ప్రభుత్వ ఆశయమని, అందుకోసమే ప్రభుత్వం రైతు బజార్ లను నిర్మించిందని రైతులు దళారులచేతిలో నష్టపోకుండా రైతులు తమ కూరగాయలను కేవలం రైతు బజారులోనే విక్రయాలు జరుపుకునేలా చూసి ప్రభుత్వ ఆస్యన్నికి తోడ్పడటం ప్రజాప్రతినిధిగా, నియోజకవర్గ శాసన సభ్యునిగా నా భాద్యత అని అన్నారు, ఇకపై ప్రతి రోజు ఉదయమే తానే స్వయంగా మార్కెట్ ప్రాంతాన్ని పర్యవేక్షిస్తాని తెలిపారు. అనంతరం జి.బి.సి రోడ్డు లోని డ్రైనేజీ ని పరిశీలించి డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలిచి ఉండడాన్ని గురించి సంబంధిత సిబ్బందిని




వివరాలు అడిగి తెలుసుకున్నారు, త్వరితగతిన నీరు నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రములో ఆయన వెంట పట్టణ ప్రణాళిక అధికారి యస్.మల్లికార్జున రావు , మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ డి.ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీ.శివరామకృష్ణ గారు, షేక్ ఇమామ్, శానిటరీ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసరావు, పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

# చారిత్రాత్మకమైన దేవస్థానాలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి...

## బీచ్ ని అభివృద్ధి చేస్తే పర్యాటకల సంఖ్య మరింత పెరుగుతుంది

## 1,650 కొబ్బరి మొక్కలు నాటడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నాము



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 08 : చారిత్రాత్మక సంపదను భద్రం చేస్తూ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. పర్యాట కశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కాకతీయులనాటి దేవాలయాలు, చోళులు నాటి దేవస్థానాలను వారసత్వ సంపదగా బాపట్ల జిల్లాలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చారిత్రాత్మకమైన దేవస్థానాలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. బాపట్ల సూర్యలంక బీచ్ కి రెండు లక్షల మంది పర్యాటకులు ఒకే రోజు వస్తుంటారని అన్నారు. బీచ్ ని అభివృద్ధి చేస్తే పర్యాటకల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. దుస్తులు మార్చుకోవడానికి, మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీటి సౌకర్యం కల్పిస్తే మరింత ప్రయోజనం ఉంటుందన్నారు. బీచ్ లో హెచ్ పి వి పైప్ ఏర్పాటుతో పర్యాటకులు సురక్షితంగా సముద్రంలో మునగడానికి వీలుగా ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలన్నారు. 1,650 కొబ్బరి మొక్కలు నాటడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చిన్నగంజాం మండలంలో కాకతీయుల నాటి మోటుపల్లి బీచ్ వద్దనే వీరభద్ర స్వామి ఆలయం ఉందని కలెక్టర్ చెప్పారు. ఆనాటి అభయ శాసనం ఆలయం వద్దని ఉందని వివరించారు. 2000 సంవత్సరాల క్రితం నాటి బుద్ధ స్తూపం భట్టిప్రోలు మండలంలో ఉందన్నారు. వేటపాలెం మండలంలో సుమారు 200 సంవత్సరాల నాటి సారస్వతం గ్రంథాలయం ఉందన్నారు. మహాత్మా గాంధీ ఇక్కడకు వచ్చి పరిశీలించినట్లు వివరించారు. బాపట్ల పట్టణంలో వెయ్యేల క్రితం చోళులు నిర్మించిన ఆనాటి బావున్నారాయన స్వామి దేవాలయం ప్రాచుర్యంలో ఉందన్నారు. అలాగే అద్దంకి పట్టణంలో బాగ్లాముఖి దేవి శక్తిపీఠం సింగరకొండ దేవస్థానంలో ఉందని చెప్పారు. బాపట్ల మండలం పేరళి గ్రామంలో పర్యాటకులు బోట్లతో షికారు చేయడానికి సౌలభ్యం ఉందన్నారు. పర్యాటక శాఖ ద్వారా నిధులు కేటాయించి వీటిని అభివృద్ధి చేస్తే బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతంగా మారనుందని తెలిపారు. వీటిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. నిధుల కేంద్రానికి నివేదిక పంపాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ ఆపరేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మావతి, శివషరమ్, తదితరులు పాల్గొన్నారు.




# ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది: విశాఖ సభలో ప్రధాని మోదీ

విశాఖపట్నం: విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఇక్కడి సింహాచల వరాహ నరసింహస్వామికి ప్రణామాలు ఆచరిస్తున్నానని తెలిపారు. ఏపీ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. తాను మూడోసారి ప్రధానిగా ఎన్నికవడంలో ఏపీ ప్రజలు చూపించి ప్రేమాభిమానాలు మరువలేనని అన్నారు. చంద్రబాబు ప్రసంగంలోని ప్రతి మాట వెనుక ఉన్న భావం అర్థమైందని... ఏపీకి సంబంధించి ప్రజలు, ముఖ్యమంత్రి ఏ విధంగా అయితే విశ్వాసం చూపిస్తున్నారో, ఆ విశ్వాసానికి ఎక్కడా భంగం కలగకుండా మీ లక్ష్యాలన్నింటినీ సాకారం చేసేందుకు కృషి చేస్తానని మోదీ స్పష్టం చేశారు. “ఇవాళ ఆంధ్ర ప్రజల స్వాగతం, ఆశీర్వాదాలు చూశాను. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల



2వ పేజీలో

# జనవరి 10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్.. ప్రభుత్వానికి అల్టిమేటం!



హైదరాబాద్: మొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెండింగ్ బకాయిలు చెల్లించాలని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు వైద్య సేవలు నిలిపివేసి ఆందోళన బాట పట్టిన విషయం తెలిసిందే. ఇక ఇదే క్రమంలో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆరోగ్య శ్రీ పథకం కింద అందించే వైద్య సేవలు జనవరి 10వ తేదీ నుంచి నిలిపివేయడానికి నిర్ణయం తీసుకు న్నట్టు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు వెల్లడించాయి.

**ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిల కోసం నెట్వర్క్ ఆస్పత్రుల డిమాండ్**

తెలంగాణ రాష్ట్రంలో గత 12 నెలల నుంచి పెండింగ్ బకాయిలు చెల్లించడం లేదని పెండింగ్ బకాయిలు చెల్లించే వరకు ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేస్తామని నెట్వర్క్ ఆసుపత్రులు ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశాయి. గత ఏడాదికాలంగా బకాయిలు చెల్లించకపోవడంతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నామని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు చెబుతున్నాయి.

**ఆరోగ్యశ్రీ వైద్యసేవలు బంద్.. ప్రభుత్వానికి అల్టిమేటం**

ఈ మేరకు ఆరోగ్యశ్రీ సిఈఓ కు ఈమెయిల్ ద్వారా సమాచారాన్ని కూడా పంపించాయి. తమ సమస్యలు పరిష్కరించకపోతే జనవరి 10వ తేదీ నుంచి రాష్ట్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వైద్య సేవలను నిలిపివేస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఆరోగ్యశ్రీ హెల్త్ స్కీమ్ లో మాత్రమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీమ్, జర్నలిస్టు హెల్త్ స్కీం లలోను ప్రభుత్వం భారీగా బకాయిలు ఉందని వారు చెబుతున్నారు.

**వెయ్యి కోట్ల బకాయిలు ఉన్నాయంటున్న ఆరోగ్య శ్రీ నెట్వర్క్ ఆస్పత్రులు**

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1000 కోట్లకు పైగానే బకాయిలు ఉన్నాయని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ప్రైవేట్ ఆస్పత్రులు వెల్లడించాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 9 నెలల బకాయిలు చెల్లించకుండా పెండింగ్లో పెట్టగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ఆ బకాయిలు మరింత పెరిగాయని చెబుతున్నారు. 672 కోట్ల రూపాయలు పెండింగ్ ఉందని ఇక ఇప్పటివరకు మొత్తం 1000 కోట్ల రూపాయలకు పెండింగ్ బకాయిలు చెల్లించాల్సి ఉందని వారు చెబుతున్నారు.

**ప్రభుత్వ వాదన ఇలా**

అయితే ప్రభుత్వం గత ఏడాది కాలంలోనే నెట్వర్క్ ఆసుపత్రులకు దాదాపు 820 కోట్లను విడుదల చేసినట్లుగా చెబుతోంది. గతంలో ఉన్న పెండింగ్ బకాయిలతో పాటు కొత్త బిల్లులు కూడా క్లియర్ చేశామని ప్రభుత్వం అంటుంది. ఇక ప్రస్తుతం ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిలు 400 కోట్ల రూపాయలకు మించి ఉండవని అభిప్రాయం వ్యక్తం చేస్తోంది.

**జనవరి 10వ తేదీ నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్**

ఏదేమైనప్పటికీ ప్రభుత్వానికి ప్రైవేటు ఆసుపత్రులకు మధ్య ఆరోగ్య శ్రీ బకాయిల విషయంలో చర్చ జరిగి ఒక నిర్ణయానికి రాకపోతే జనవరి 10వ తేదీ నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నెట్వర్క్ ఆసుపత్రులలో నిలిచిపోనున్నాయి. ఇదే జరిగితే ఆరోగ్య శ్రీ సేవలు పొందే నిరుపేదలు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

# ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధికి 30 లక్షలు విడుదల

## వారం రోజుల్లో టెండర్ల ప్రక్రియ
## కొద్ది రోజుల్లో అందుబాటులోకి స్టేడియం
## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి



రాయల్ జర్నలిజం (పర్చూరు) జనవరి 08 : పర్చూరు ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధికి ప్రభుత్వం రూ 30 లక్షల విడుదల చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఇటీవల ఏలూరి పర్చూరు ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ట్రాన్స్పోర్ట్, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడుకు లేఖ రాశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్రీడా వికాస కేంద్రాన్ని నిర్మించామని గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రారంభోత్సవానికి నోచుకోలేదన్నారు. దీంతో క్రీడా వికాస్ కేంద్రం పిచ్చి మొక్కలతో శిథిలావస్థకు చేరుకుంది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం అసంపూర్తి పనులు పూర్తి చేయడంతో పాటు బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం , జిమ్, వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ నిర్మాణం కోసం నిధులను విడుదల చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. వారం రోజుల్లో ఈ పనులకు టెండర్లు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎన్టీఆర్ క్రీడా వికాసాన్ని ఏర్పాటు చేశామని, కొద్ది రోజుల్లోనే దీనిని అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది: విశాఖ సభలో ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

సాధనకు మద్దతుగా నిలుస్తాను. ఏపీ అభివృద్ధితో దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. 2047 నాటికి ఏపీ 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి తోడ్పాటు అందిస్తాం. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకోవడానికి కేంద్ర ప్రభుత్వం భుజం భుజం కలిపి నడుస్తుంది. అందుకే లక్షల కోట్ల విలువైన పథకాలతో ఏపీపై కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నేడు రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేర్చుతాయి. ఏపీ ప్రజల సృజనాత్మకత వల్ల రాష్ట్రం ఐటీ, టెక్నాలజీకి ఒక పెద్ద కేంద్రంగా మారింది. ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది. సరికొత్త టెక్నాలజీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్రబిందువుగా మారాలి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ఏపీ సారథ్యం వహించాలి. ఏపీలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ హైడ్రోజన్ కూడా అలాంటి అభివృద్ధి చెందే ప్రాజెక్టే. దేశంలో 2023లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ప్రారంభించాం. 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ను మనదేశంలో ఉత్పత్తి చేయాలి అనేది మా లక్ష్యం. అందుకోసం ప్రారంభ దశలోనే రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్ లను తీసుకువస్తున్నాం. అందులో ఒకటి మన విశాఖ ప్రాంతంలో వస్తోంది. భవిష్యత్తులో విశాఖ నగరం ప్రపంచంలోనే అత్యధికం గా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే నగరంగా నిలుస్తుంది. ఈ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా అనేక ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఏపీలో మాన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థ కూడా అభివృద్ధి జరుగు తుంది. ఇక, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేసే అదృష్టం నాకు దక్కింది. ఏపీలో పట్టణీకరణ కొత్త పుంతలు తొక్కనుంది. కృష్ణపట్నంలో క్రిస్ సిటీ ప్రాజెక్టు వల్ల లక్ష మందికి ఉద్యోగ ఉపాధి కలుగుతుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు పునాదిరాయి వేశాం. ఏపీ అభివృద్ధిలో ఈ రైల్వే జోన్ కూడా కీలకం కానుంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. రైల్వే జోన్ వల్ల వ్యవ సాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్ప టికే 7 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకకరిస్తున్నాం. విశాఖ తీరం వందల ఏళ్లుగా ఎగుమతులు, దిగుమతుల్లో ప్రధాన పాత్ర పోషిస్తోంది. సాగర సంబంధింత అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా అభివృద్ధికి బాటలు వేసుకో వచ్చు. వికసిత్ ఆంధ్రకు కేంద్రం సహకారం ఎల్లప్పుడూ ఉంటు ంది" అని ప్రధాని మోదీ విశాఖ సభ ద్వారా భరోసా ఇచ్చారు.

# ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం

అమరావతి: ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఏపీ ప్రభుత్వం సంస్కరణలను తీసుకొచ్చింది. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవని వెల్లడించింది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. జాతీయ కరికులం చట్టాన్ని అనుసరించి సంస్కరణలు చేపట్టినట్టు వెల్లడించారు. సైన్స్, ఆర్ట్స్, లాంగ్వేజెస్ సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తామని కృతికా శుక్లా తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ఎన్సీఈఆర్టీ పుస్తకాలను పెడుతున్నామని... దీనివల్ల నీట్, జేఈఈ వంటి జాతీయ పోటీ పరీక్షలకు సులభతరం అవుతుందని చెప్పారు. సీబీఎస్ఈ విధానంతో ముందుకు సాగుతామని అన్నారు.సంస్కరణల్లో భాగంగానే ఇంటర్ ఫస్టియర్ పబ్లిక్ పరీక్షలను తొలగించామని తెలిపారు. తొలి సంవత్సరం పరీక్షలను ఆయా కాలేజీలే అంతర్గతంగా నిర్వహిస్తాయని... ఇంటర్ సెకండియర్ పరీక్షలను మాత్రం ఇంటర్ బోర్డు నిర్వహిస్తుందని చెప్పారు. సంస్కరణలపై ఈ నెల 26 లోగా సలహాలు, సూచనలు పంపవచ్చని తెలిపారు.

# జల వనరుల సంరక్షణ, పంట కాల్వలు, చెరువుల గట్ల బలోపేతానికి రూ.9.28 కోట్ల నిధులు అత్యవసరం

రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 08 : జల వనరుల సంరక్షణ, పంట కాల్వలు, చెరువుల గట్ల బలోపేతానికి రూ.9.28 కోట్ల నిధులు అత్యవసరంగా కావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సాధికారత సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ పి సిసోడియ అమరావతి నుంచి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ నెలలో బాపట్ల జిల్లాలో వరద విపత్తు నిర్వహణపై జిల్లా కలెక్టర్ తో ఆయన మాట్లాడారు. విపత్తు సమయంలో ఎదుర్కొన్న అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణానది వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొన్నామని, బాపట్ల జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో నిస్వార్థంగా పనిచేసిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి సిసోడియాకు వివరించారు. ఆగస్టు నెలలో రూ.రెండు కోట్ల నిధులు, సెప్టెంబర్ మాసంలో మరో రూ.ఐదు కోట్ల నిధులు బాపట్ల జిల్లాకు విడుదల అయ్యాయన్నారు. కృష్ణానది



వరద విపత్తుతో జిల్లాలో వేలాదిమంది నిరాశ్రయులైన వారికి ఆశ్రయం కల్పించి, యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టామన్నారు. రూ.6.31 కోట్ల నిధులు ఖర్చు అయ్యాయని తెలిపారు. మిగిలిన రూ.69 లక్షలు ప్రభుత్వానికి పంపుతామన్నారు. దెబ్బ తిన్న గృహాలు, పంటలకు నష్టం వాటిల్లిన వారందరికీ రూ.45 కోట్లను ప్రభుత్వమే నేరుగా పంపిణీ చేసిందన్నారు. ఎలాంటి బకాయిలు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుమతుల మేరకు కాల్వల గట్లు, చెరువు కట్టల బలోపేతానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అత్యవసరం పరిస్థితుల నేపథ్యంలో పనులు చేపట్టడానికి సీఎం అనుమతుల మేరకు అధికారికంగా మంజూరు చేశామన్నారు. వాటికి తక్షణమే నిధులు ఇవ్వాలని కోరారు. కరకట్టల పునరుద్ధరణ ఎంతో అవసరమని వివరించారు. స్పందించిన ఎండి సిసోడియ తక్షణమే నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ, నివారణ అధికారి మాధవ నాయుడు, జె జెనమ్మ, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించింది: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 08 : జిల్లాలో అర్హులైన నిరుపేదలందరూ పి ఎం ఏ వై 2.0 పథకం క్రింద ఇల్లు నిర్మించుకోడానికి కేంద్ర ప్రభుత్వం రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విజన్ బాపట్ల-2047 అమలు ప్రణాళికపై 14 శాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్ష నిర్వహించారు. బాపట్ల జిల్లా యు డి ఐ పరిధిలో ఉన్నందున అర్హులైన నిరుపేదలందరికీ పి ఎం ఏ వై 2.0 పథకం వర్తిస్తుందని కలెక్టర్ చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. సచివాలయాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందన్నారు. రూ.2.5లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. సచివాలయాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ లాగిన్ లో వారి వివరాలు పంపాలన్నారు. రాష్ట్రంలో ఒక లక్ష గృహాల గృహ ప్రవేశాల కార్యక్రమం సందర్భంగా జిల్లాలో గృహాల ప్రస్తుత పరిస్థితిపై కలెక్టర్ ఆరా తీశారు. గృహాలు పూర్తికాని చోట లక్ష్యాలను పూర్తి చేసేలా మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉద్యాన రంగం ద్వారా జిల్లాలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలో ఇసుక రీచ్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు. ఐ వి ఆర్ ఎస్ ద్వారా ఇసుక కొనుగోలుదారులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారన్నారు. ఇసుక టెండర్లు పొందిన వారు ఇసుకను సరైన ధరకు విక్రయిస్తున్నారా లేదా అధికారులు పర్యవేక్షించాలన్నారు. రాత్రిపూట యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుపుతున్నరని, వాటిని నియంత్రించాలని సూచించారు. అటవీ శాఖ ద్వారా 4.13 లక్షల మొక్కలను నాటించి జిల్లాను పచ్చగా తీర్చిదిద్దాలన్నారు. బీచ్ల వద్ద 200 హెక్టార్లలో మడ మొక్కలను నాటి సుందరీకరించాలని అన్నారు. నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజీ లోని నీటి నిల్వలపై ఆరా తీశారు. నీటి సరఫరా విషయమై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రబీ సీజన్లో లాభదాయకమైన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. వెదుళ్లపల్లిలో ఏర్పాటుచేసిన తేనె తయారీ పరిశ్రమ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డి ఆర్ డి ఏ, బిసి, ఎస్సీ సంక్షేమ శాఖలు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో లంక గ్రామాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. కారం, పసుపు పొడులు, అరటిపండు చిప్స్ మరియు కూరగాయలతో పచ్చళ్ళు తయారు చేయించి ఆ గ్రామాలలోని వారికి ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలోని అన్నా క్యాంటీన్లు సరైన సమయానికి తీయడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పారిశుద్ధ్య సరిగా లేదని ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ఆ ఫిర్యాదులపై స్పందించారా, సమస్యను పరిష్కరించారా లేదా అని రేపల్లె బాపట్ల చీరాల అద్దంకి మున్సిపల్ కమిషనర్లను నిలదీశారు. ఈ సమావేశంలో సిపిఓ అధికారి శ్రీనివాస్, 14 శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రావినూతలలో క్రికెట్ పోటీలు

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏపీ టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ
## మల్లవరం డ్యామ్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం
## క్రీడాకారులు గెలుపోటమిలతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తి చాటాలి
## ఏపీ టీడీసీ చైర్మన్ డా.నూకసాని బాలాజీ



రాయల్ జర్నలిజం (కొరిశపాడు) జనవరి 08 : రావినూతల క్రీడా మరియు సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 34వ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీనటుడు ఎర్ర రఘుబాబు అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ "గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి అంతర్జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో గర్వకారణం. ఇటువంటి ఉన్నత సాంప్రదాయం కలిగిన గ్రామంలో జన్మించడం మా అదృష్టం" అని అన్నారు. ఈ సందర్భంగా డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాలకు దీటుగా స్టేడియం నిర్మించిన రావినూతల క్రీడా సంఘం అధ్యక్షులు కారసాల నాగేశ్వరరావు (బాబు) కృషి అభినందనీయం" అని కొనియాడారు. ప్రేక్షకుల కోసం గ్యాలరీలలో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు







గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సింగరకొండ, సంతనూతలపాడు ప్రాంతాలతో పాటు మల్లవరం డ్యామ్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, దీనికి స్థానిక శాసనసభ్యులు, మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో తగిన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో భ్రమరా వెంచర్స్ అధినేత గళ్ల రామచంద్ర రావు, ఆంధ్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కరణం పున్నయ్య చౌదరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు, గ్రామ ప్రజలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ వర్గాలకు రూ.22.38 కోట్లు..



భీమవరం జనవరి 8 : ఎస్సి, బిసి కార్పొరేషన్ల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు అందించే రుణాలను బ్యాంకర్లు నూరు శాతం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన బీసి, ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా వివిధ వర్గాలకు మంజూరు చేసే రుణాలపై ఎస్సీ, బిసి కార్పొరేషన్లు, ఎల్ డి ఎం, డి ఆర్ డి ఎ, మెప్మా, పరిశ్రమల శాఖల అధికారులు, వివిధ బ్యాంకర్లుతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఎస్సి, బిసి వర్గాల అభ్యున్నతికి స్వయం ఉపాధి, ఎం ఎస్ ఎం ఈ పథకాల కింద వివిధ రకాల సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఎస్సి, బీసీ వర్గాల అభ్యున్నతికి, వారు ఆర్థికంగా స్థిరపడేందుకు ఎస్సీ వర్గాలకు 714 యూనిట్స్ కు రూ.22.38 కోట్లు సబ్సిడీ రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలాగే సెర్ప్ ద్వారా 120 ఆటోలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. బిసీ వర్గాల స్వయం ఉపాధి పథకాలకు 1,901 మందికి రూ.36.49 కోట్లు, జనరిక్ మెడికల్ షాప్స్ ఏర్పాటుకు 39 యూనిట్స్ కు రూ.3.08 కోట్లు, అలాగే బి.సి యేతర వర్గాలకు చెందిన కమ్మ, రెడ్డి, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ మరియు ఇతర వెనుకబడిన కులాలకు స్వయం ఉపాధి పథకాలు కింద 215 మందికి రూ.3.73 కోట్లు, అలాగే జనరిక్ మెడికల్ షాప్స్ ఏర్పాటుకు 35 యూనిట్స్ కు రూ.2.92 కోట్ల సబ్సిడీ రుణాలను మంజూరు చేయడం జరుగు తుందని తెలిపారు. వీటితోపాటు కాపు కార్పొరేషన్ ఎంఎస్ఎమ్ఈ పథకం 694 యూనిట్లను నెలకొల్పేందుకు రూ.13.88 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గాలకు మంజూరు చేసే రుణాల్లో మూడు, నాలుగు చక్రాల పాసింజర్ ఆటోలు, నాలుగు చక్రాల గూడ్స్ ట్రక్, పాడి గేదలు, ఆవులు, మేకలు, గొర్రెలు, హొటల్ తో క్యాటరింగ్, శారీ పాలిషింగ్ మరియు రోలింగ్, బ్యూటీ పార్లర్, ఫోటో స్టూడియో మరియు టూరిజం ఫోటోషూట్, వెజిటబుల్ షాప్, సెల్ ఫోన్ రిపేర్ షాప్, ఫ్యాన్సీ షాప్, ఐస్ క్రీమ్ పార్లర్, మెటల్ బ్రాస్ యూనిట్, జనరిక్ మెడికల్ షాప్, మొబైల్ ఫుడ్ స్టాల్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, టెక్స్టైల్ యూనిట్, పవర్ టిల్లర్, మినీ దాల్, రైస్ మిల్, ట్రాక్టర్ తదితర యూనిట్లు నెలకొల్పుకునేందుకు బ్యాంకు లింకేజీ రుణాలను రూ.10 లక్షల వరకు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే బీసీ వర్గాలకు వివిధ షాపులు ఏర్పాటుకు, జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటుకు సబ్సిడీ రుణాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఓబిఎంఎంఎస్ పోర్టల్ నందు జనవరి 8 నుండి జనవరి 16 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 20 నుండి 24 వరకు మండల, మున్సిపల్ అధికారులు బ్యాంకర్స్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారన్నారు. జనవరి 26, 27 తేదీల్లో దరఖాస్తులు తిరస్కరణలు ఉంటే తెలియజేస్తారని, అలాగే లక్ష్యానికి అనుగుణంగా అవకాశం ఉంటే కొత్తవారిని చేర్చడం జరుగుతుందన్నారు. జనవరి 28 నుండి ఫిబ్రవరి 12 వరకు వివిధ దశల్లో అనుమతి పొందిన అనంతరం బ్యాంకులకు డాక్యుమెంట్స్ సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 26 మధ్య నియోజకవర్గాల వారిగా షెడ్యూల్ ప్రకారం రుణమాలలను నిర్వహించి ప్రజా ప్రతినిధుల ద్వారా అందజేయడం జరుగుతు ఓందని తెలిపారు. ఎస్సీ, బిసి, బీసీ యేతర అల్పాదాయవర్గాల ప్రజలు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టితి చెందాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావే శంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.విజయ ప్రకాష్, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పుష్పలత, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఏ.నాగేంద్రప్రసాద్, డిఆర్డిఏ పిడి ఎంఎంఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, మెప్మా అధికారి నాని బాబు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తిచేయాలి..

**జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షత జరిగిన స్థాయిసంఘు సమావేశంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్..**



ఏలూరు,జనవరి, 8 జిల్లాలో రూ. 97 కోట్లతో చేపట్టిన ఆర్ అండ్ బి రహదారులు అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సంబ ంధిత అధికారులను ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లాప్రజా పరిషత్ లో చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరిగిన స్థాయి సంఘ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి పుట్టామహేష్ కుమార్ మాట్లాడుతూ గుంతలు రహిత ఏలూరు జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అధికారులు పనిచేయా లని కోరారు. జిల్లాలో కీలకమైన ఏలూరు, జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారులతోపాటు మరికొన్ని రహదారుల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. జిల్లాలో కైకలూరు, ఉంగుటూరు, పోలవరం, దెందులూరు, చింతలపూడి నియోజకవర్గాల పరిధిలో 13 రహదారుల మరమ్మత్తులు చేపట్టినట్లు చెప్పారు. కొద్దిపాటి వర్షాలకే బురదబారినపడి ప్రయాణికులు గత 5 సంవత్సరాల్లో ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. వాటిని అధికమించేందుకు కూటమి ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులకు జిల్లాకు రూ. 97 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టిందన్నారు. ఆపనులు పూర్తి నాణ్యతతో నిర్దేశించిన సమయం లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సంక్రాంతి నాటికి గుంతలు రహిత ఏలూరు జిల్లాగా రూపుది ద్దుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజ లకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతిఒక్కరికి అందించే దిశగా అధికారులు కృషిచ ేయాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ గోపిమూర్తి, ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, పలువురు జెడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల బేటి సమాన్ ర్యాలీ

మండపేట ప్రతీ ఒక్కరూ ఆడవారిని గౌరవించాలని ఆడవారి మీద జరుగుతున్న అకృత్యాలు ఆగిపోవాలనే సంకల్పంతో స్థానిక తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు భేటీ సమాణ్ ర్యాలీ నీ నిర్వహించారని స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ తెలియజేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండపేట రూరల్ ఎస్ ఐ బుచ్చిబాబు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడానికి తోడ్పడుతుందన్నారు. ఆడపిల్లలకు సమాజంలో జరుగుతున్న వివక్షను వివరించారు.ఈ సందర్భంగా రీజినల్ ఇన్చార్జి నరేష్ మాట్లాడుతూ ప్రతి నెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఈ నెల ఆడవారిని అందరూ గౌరవిం చాలనే ఈ ర్యాలీ నీ నిర్వహించామన్నారు.విద్యార్థి దశ నుండి ఇటువంటి కార్య క్రమాలు నిర్వహి ంచడం వలన విద్యార్థులలో నైతిక విలవలు పెంపొందుతాయని తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో డీన్ రాఘవరెడ్డి సి ఇన్చార్జి మల్లికార్జున్ పాల్గొన్నారు.




# పేదలకు అందుబాటులో ఎన్టీఆర్ వైద్యసేవలు

**సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి**



ఏలూరు ఆపద సమయంలో అందించే సాయం అవసరార్ధులకు అత్యంత ఉపయుక్తమని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు సుమారు కోటి రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో 9 మందికి 11 లక్షల 74వేల 8వందల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న పేదలకు అనారోగ్య పరిస్థితులు మరింత భారం కాకూడదనే ఆలోచనతోనే కూటమి ప్రభుత్వాధినేతలు గతంలో ఎన్నడూలేని విధంగా ఎన్టీఆర్ వైద్యసేవల్ని అందుబాటులోనికి తీసుకువచ్చారన్నారు. అయితే ఆ సేవల పరిధిలోకి రాని వైద్యసేవలను కూడా పేదలకు అందాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ఏలూరు నియోజకవర్గంలో సుమారు కోటి రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులకు అందజేసినట్లు ఎమ్మెల్యే చంటి తెలిపారు. ఇందుకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పైల వెంకట్రావు-25,000, బొమ్మన హేమలత-27,000, కూరేటి కనకదుర్గ-50,999, షేక్ రిజ్వాన-3,08,615, తుపాకుల ప్రసాద్-1,00,000, పాయం లక్ష్మి-4,00,000, బోళ్ల శ్రీనివాస్-1,07,980, ఉప్పుటూరి వెంకట లక్ష్మి అంజనాదేవి-55,206, చెన్నకేశవుల మంగాదేవి-1,00,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఒకపక్క అనారోగ్యంతో, ఇంకోపక్క ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం కొండంత ధైర్యాన్నిస్తుందని ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఇందుకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సంక్రాంతి సంబరాలులో విజేతలకు బహుమతులు



మండపేట తెలుగు లోగిళ్ళు ముగ్గులతో సంక్రాంతి శోభ ను సంతరించుకుంటాయని మండపేట పురపాలక సంఘ చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు.మండపేట మున్సిపాల్టీ ఆధ్వర్యం లో సంక్రాంతి సంబరాలు ముంగింపు కార్యక్రమం బుదవారం నిర్వహించారు. పుర కార్యాలయం ఎదురు గా ఉన్న పాత పార్కు లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ ,కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ లు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు ఎంతో వైభవంగా నిర్వహించిన కమిషనర్ టివి రంగారావు, మునిసిపల్ అధికారులు సిబ్బంది ఉద్యోగులు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ లు పుర ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

# పలువురుని పరామర్శించిన బత్తుల..




సీతానగరం రాజానగరం నియోజకవర్గంలో పలు కుటుంబాలను పరామర్శించిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, కోరుకొండ మండలం, రాఘవపురం గ్రామంలో కోర్పు మహిరాబాబు మనవరాలు కోర్సు హన్సికా చౌదరి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని బుధవారం వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది. సీతానగరం మండలంలో ని రఘుదేవపురం గ్రామంలో కాండ్రు విశ్వనాధం అబ్బాయి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని బుధవారం వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది. రఘుదేవపురం గ్రామంలో పుక్కల శ్రీను తండ్రి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని నేడు వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది. మిర్తిపాడు గ్రామంలో వాకలపూడి రామకృష్ణ అమ్మ ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని నేడు వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్రాంతి పేరిట కోడి పందాలు నిర్వహిస్తే జైలుకే

**తహసిల్దార్ సీతాపతి**



పెదపూడి సంక్రాంతి పేరిట పెదపూడి మండల పరిధిలో ఎక్కడైనా కోడి పందాలు, జూధాలు నిర్వహిస్తే జైలు కు వెళ్ళాల్సిందేనని తహసిల్దార్ బి. సీతాపతి హెచ్చరించారు. బుధవారం మండల రెవిన్యూ తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో నరేంద్ర రెడ్డి , ఎస్సై రామారావులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగలు సాంప్రదాయపద్ధంగా జరుపుకోవాలని, ఎటువంటి కోడిపందాలు ఇతర జూధాలు నిర్వహించరాదని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని,ఎవరైనా హద్దు మీరితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడిపందాలు, జూదాలు జరగకుండా సమర్ధవంతంగా నిషేదాన్ని అమలు చేయడానికి మండలంలో తహసీల్దార్, ఎస్ ఐ, వెటర్నరీ సివిల్ సర్జన్ తో ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, అల్లర్లు జరగకుండా అనుమానస్పద వ్యక్తుల పై ముందస్తుగా బైండోవర్ చేయాలని ఎస్ ఐ రామారావు ను తహసీల్దార్ సీతాపతి కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు, వీఆర్వోలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ప్రజలు ఎన్డీయే కూటమిని నమ్మారు.. నమ్మకాన్ని నిలుపుకొన్నాం



**విశాఖపట్నం,** 'అభివృద్ధికి ఆస్కారమే లేని ఆంధ్రప్రదేశ్ నుంచి.. అభివృద్ధి పుష్కలమైన ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి మేమంతా కష్టపడి పని చేస్తున్నాం. గత ఐదేళ్ల చీకటి రోజుల నుంచి, అరాచక పాలన నుంచి మళ్లీ వెలుగు రేఖలు రాష్ట్రంలో పూయించడానికి అడుగులు వేస్తున్నాం. దీనిలో



భాగమే రాష్ట్రానికి ఒకేసారి రూ. 2.10 లక్షల కోట్ల పెట్టుబడులు, సుమారు ఏడున్నర లక్షల మందికి ఉపాధి కల్పించే మార్గాలను ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో తీసుకువచ్చాం. ఈ నిరంతర అభివృద్ధి యజ్ఞం కొనసాగాలి. ఎన్డీఏ కూటమిపై ప్రజలంతా ఉంచిన నమ్మకాన్ని నిలుపుకొంటూ వారికి మరింత అండగా నిలుస్తామ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గత ఐదేళ్ల అరాచక, అభివృద్ధిరహిత పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ మళ్లీ కొత్తగా తన ప్రయాణాన్ని అభివృద్ధి పథంలో మొదలుపెట్టబోతుందని చెప్పారు. బుధవారం విశాఖపట్నం వేదికగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రవ్యాప్తంగా రూ. 2.08 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పూర్తయిన పలు జాతీయ రహదారులు, ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అశేష జన వాహినిని ఉద్దేశించి పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ.. "సదుద్దేశం.. సదాశయం లేకుండా ఒకరు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిచినా అది నిరర్థక నడకగా చరిత్రలో మిగిలిపోతుంది. ఒక సదాశయం.. సత్సంకల్పంతో ఇంకొకకరు కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు ప్రజలతో మమేకమై వారందర్నీ ఏకతాటిపై నడిపిస్తే అది ఆత్మ నిర్భర్ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు ప్రజలకు వారి పరిసరాల శుభ్రత, బాధ్యత తెలియజేస్తే అది స్వచ్ఛ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు ప్రజల గుండెల్లో దేశభక్తి, ధైర్యసాహసాలు నింపితే అది పటిష్టమైన, బలిష్టమైన భారత్ అవుతుంది. అది ఒక రోజున అఖండ భారత్ గా వర్ధిల్లుతుంది. ఒక బలమైన భారత్ కోసం, ధృడమైన దేశం కోసం, జగత్ అంతా వసుధైక కుటుంబం అనే భావన కోసం నాలుగున్నర దశాబ్దాలుగా పరితపిస్తూ, పరిశ్రమిస్తూ.. ఆ క్రమంలో ఎదురైన ప్రతి పరాజయాన్ని, ప్రతి అవమానాన్ని నవ్వూతూ స్వీకరిస్తూ.. వాటినే విజయానికి ఇంధనంగా వాడుకుంటూ.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ.. భారత దేశాన్ని ప్రపంచంలోనే మూడవ బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా నడిపిస్తున్న ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారికి నా తరఫున, ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున నమస్కారాలు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలను అభివృద్ధిపదంలో నడిపిస్తున్న దార్శనికులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నమస్కారాలు. ఎన్డీఏ కూటమికి ఓటు వేసి 164 అసెంబ్లీ స్థానాలు, 21 పార్లమెంటు స్థానాలు కట్టబెట్టిన ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక నమస్కారాలు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వాన్ని నమ్మారు. నిలబడ్డారు. అలా నిలబడినందుకు గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలో ఈ రోజున ఈ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరుగుతున్నాయి. దక్షిణ కోస్తా రైల్వే జోన్, కృష్ణపట్నం ఇండస్ట్రియల్ పార్క్, గ్రీన్ హైడ్రోజన్ హబ్, అనకాపల్లి బల్క్ డ్రగ్ పార్క్, ఆరు కొత్త రైల్వే ప్రాజెక్టులు మొత్తం కలిపి రాష్ట్రానికి రూ. 2 లక్షల పది వేల కోట్ల పెట్టుబడులు, ఏడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.

**అభివృద్ధిలో అందరికీ సమాన వాటా మోదీ సంకల్పం:** అవినీతితో కూరుకుపోయి ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు లేక రాష్ట్రం విలవిల్లాడుతున్న సమయంలో ప్రజలు కూటమికి అండగా నిలబడ్డారు. అందుకే ఈ రోజున రూ. రెండు లక్షల కోట్ల పైచిలుకు పెట్టుబడులతో ఏడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. ఇవి




కాకుండా కొత్త హైవేల నిర్మాణం, విస్తరణ, రాజధాని అమరావతికి పెట్టుబడులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి ఇచ్చారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ 24 గంటలు తాగునీరు ఇవ్వాలన్న తపన ప్రధాన మంత్రిది. ప్రజలు మా మీద పెట్టిన భరోసా.. నమ్మకం.. ప్రధాన మంత్రి గారిపై చూపిన నమ్మకం నేడు రూ. రెండు లక్షల కోట్ల పైచిలుకు పెట్టుబడులుగా ఇక్కడికి వచ్చాయి. 70 ఏళ్ల పాలనలో మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదు. ఆ గ్రామాలకు ప్రధాన మంత్రి సడక్ యోజన పథకం కింద ఈ రోజున రోడ్లు వేయగలుగుతున్నామంటే దానికి ప్రధాని ముందుండి వెన్నుతట్టి నిధులు సమకూరుస్తుండడమే కారణం. భారత దేశంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి ఆయన ఆశయం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తాంధ్ర ఏ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడకూడదు. అభివృద్ధిలో అందరికీ సమాన వాటా ఉండాలన్న ఆయన సంకల్పమే ఈ రోజు ఈ పెట్టుబడులు. వారి సంకల్పానికి, సహకారానికి ఆయన మార్గదర్శకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.

**రాష్ట్ర అభివృద్ధికి రేయింబవళ్లు కష్టపడతాం:** ఐదేళ్ల అవినీతి, అరాచక పాలనతో ఆంధ్రప్రదేశ్ అంధకారంలో కూరుకుపోయిన సమయంలో ఎన్డీఏ కూటమితో ముందుకు వచ్చి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు తీర్చేందుకు మోదీ ఆశాజ్యోతిగా నిలిచారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి అస్కారమే లేదు అనే పరిస్థితి నుంచి అభివృద్ధి అంటే ఆంధ్ర ప్రదేశ్ అని చెప్పుకొనేలా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, ప్రధాన మంత్రి నిర్దేశకత్వంలో ముందుకు వెళ్తున్నాం. వారి సూచనలు, సలహాలతో రాష్ట్ర అభివృద్ధికి రేయింబవళ్లు కష్టపడతాం. దేశ ప్రగతిలో భాగస్వాములవుతాం. ప్రధాన మంత్రిగారికి అండగా ఉంటాం. ప్రజలు నమ్మకం పెట్టారు. మీరు పెట్టిన నమ్మకానికి ఈ రోజున రూ. రెండు లక్షల పై చిలుకు పెట్టుబడులు తీసుకువచ్చారు. ప్రధాన మంత్రి, సమర్థవంతులైన చంద్రబాబు నాయకత్వంలో మా సహచర మంత్రులు, కార్యకర్తలు అభివృద్ధిలో భాగస్వాములవుతాము. ప్రజలంతా ఇదే సహకారం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించేలా ప్రధాని నరేంద్ర మోదీకి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని కోరుకుంటున్నాను" అన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీకి ఆత్మీయ వీడ్కోలు



**విశాఖపట్నం,** విశాఖపట్నంలో వివిధ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలు ముగించుకొని తిరిగి రాత్రి పయనమవుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐఎన్ఎస్ డేగలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు సాదర వీడ్కోలు పలికారు. వీడ్కోలు పలికిన వారిలో పార్లమెంటు సభ్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు డి. పురంధేశ్వరి, జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్, నగర పోలీసు కమీషనర్ శంక బ్రతా బాగ్చి, శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మూర్తి, కెఎస్ఎన్ రాజు, ఆర్ విఎస్ కెకె రంగారావు, బోనెల విజయ చంద్ర, టి. జగదీశ్వరి, మామిడి గోవిందరావు, ఎంఎల్సీ దువ్వారపు రామారావు, ఎన్టీఆర్ వైద్య సేవ అధ్యక్షులు సీతంరాజు సుధాకర్, టిడిపి రాష్ట్ర జనరల్ సెక్రటరీ నజీర్, శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షుడు బి. ఉమామహేశ్వరరావు, కార్పొరేటర్ ఎం. దేముడు, లీగల్ సెల్ కన్వీనర్ డి. నూకరాజు, బిజెపి మండల అధ్యక్షులు ఎం. కాళేశ్వరరావు, పాత గాజువాక బిజెపి మండల అధ్యక్షులు డి. పావని, బిజెపి రాష్ట్ర కన్వీనర్ కె. బంగారు బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# టిటిడికి ఉద్యోగులే బ్రాండ్ అంబాసిడర్‌లు

## వైకుంఠ ఏకాదశికి భక్తులకు నిబద్ధతతో సేవలు అందించాలి: : టిటిడి ఈవో జే.శ్యామలరావు

**తిరుమల,:** టిటిడికి ఉద్యోగులే బ్రాండ్ అంబాసిడర్‌లు అంటూ టిటిడి ఈవో జే.శ్యామలరావు అభివర్ణించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉద్యోగులు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆయన సూచించారు. తిరుమలలోని ఆస్థాన మండపంలో బుధవారం సాయంత్రం అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఉద్యోగుల సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. టీటీడీలో సమిష్టిగా పనిచేసే పటిష్టమైన యంత్రాంగం ఉందన్నారు. ఇటీవల తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా విజయవంతం చేశారన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు మరింతగా మన్ననలు పొందేలా పనిచేయాలన్నారు. వాట్సాప్ లో అన్ని ముఖ్యమైన అంశాలను సిబ్బంది మొబైల్‌లకు పంపుతారని, తద్వారా భక్తులకు సరైన పద్ధతిలో మార్గనిర్దేశం చేయాలని




సూచించారు. ఈ ఏడాది భక్తుల కోసం మరింత మెరుగ్గా అన్న ప్రసాదం మెనూని పంపిణీ చేస్తామన్నారు. అంతకుముందు అడిషనల్ ఈవో ప్రసంగిస్తూ దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, విదేశాల నుంచి వస్తున్నారని, వారి సాంప్రదాయాలకు అనుగుణంగా సేవలు అందించడం ప్రతిరోజూ సవాల్ తో కూడిన అంశమన్నారు. "గరుడ సేవ మరియు వైకుంఠ ఏకాదశి రోజులు చాలా సున్నితమైనవని, ఈ ప్రధాన రోజుల్లో భక్తులతో మమేకం కావడానికి మరింత ఓర్పు మరియు నైపుణ్యంతో కూడిన కార్యాచరణ అవసరమన్నారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థ అయిన టిటిడి సంస్థలో ప్రాతినిధ్యం వహిస్తున్నందున ఉద్యోగులు కొన్ని నిర్దేశిత మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. "సంప్రదాయ దుస్తులు ధరించాలని, మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, యాత్రికులకు పార్కింగ్ స్థలాలు, వేచియుండే పాయింట్లలో సరైన పద్ధతిలో మార్గనిర్దేశం చేయాలన్నారు. ముందుగా వైకుంఠ ఏకాదశికి భక్తుల కోసం టిటిడి చేస్తున్న అన్ని ఏర్పాట్లను డిప్యుటేషన్ వచ్చే సిబ్బంది తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఈవో వి. వీరబ్రహ్మం, ఎఫ్ఏసీఏవో బాలాజీ, సీఈ సత్యనారాయణ, సీపీఆర్వో డాక్టర్ టి రవి, అన్నప్రసాదం అధికారులు, విజిలెన్స్, హెల్త్ డిప్యుటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ట్రాఫిక్, నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో నిఘా

## ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్




ఒంగోలు,:ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు మరియు ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మరియు ఇతర

**ఒంగోలు,:** ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు మరియు ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మరియు ఇతర పోలీసింగ్ అవసరాల కోసం టంగుటూరు మండలం, ఆలకూరపాడు గ్రామానికి చెందిన అనుమెలు రవిచంద్ర (ఎన్ఆర్ఐ) అనే వ్యక్తి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ కి అత్యాధునిక సాంకేతికత కూడిన ఒక డ్రోన్ %ణజీ× ూఅతీ3ం% కెమెరాను అందించారు. ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో ఒక ఎన్ఆర్ఐ వ్యక్తి తన స్వదేశానికి సేవ చేసే ఉద్దేశంతో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించ డం అభినందనీయమని జిల్లా ఎస్పీ దామోదర్ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఈ డ్రోన్ కెమెరాల ద్వారా నేరాలను సేదించడం, శాంతి భద్రతల పరిరక్షణలో మరియు వివిధ వివిపి ల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, పోలీస్ కానిస్టేబుల్ లకు డ్రోన్ ఆపరేట్ చేసే విధంగా శిక్షణ ఇవ్వటం కూడా జరిగిందని, లైవ్ డ్రోన్ ట్రాఫిక్ సర్వేలెన్స్, డ్రోన్ ద్వారా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా/సేవించడం/విక్రయించడం మొదలుగా అంశాలపై డ్రోన్ కెమెరాల ద్వారా సర్వేలను నిర్వహించి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, దొంగతనాలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చన్నారు. శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం%వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM

# ఏపీలో కొత్త నేషనల్ హైవే.. ఈ రూట్‌లో ఆరు లైన్లుగా.. తిరుపతికి గంటలో దూసుకెళ్లొచ్చు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మరో నేషనల్ హైవే అందుబాటులోకి వచ్చింది. తిరుపతి, తిరుమల, బెంగళూరు వైపు వెళ్లేవారికి ఊరట దక్కింది. 71 జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అనుమతిస్తున్నారు. నాయుడుపేట నుంచి తిరుపతికి కేవలం గంటలోనే వెళ్లొచ్చు. ఇక ట్రాఫిక్ ఇబ్బందలు లేకుండా ఈ హైవేపై దూసుకెళ్లొచ్చు. అంతేకాదు చెన్నై-కోల్‌కతా నేషనల్ హైవే 16కు కూడా కనెక్ట్ చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో మరో జాతీయ రహదారి అందుబాటులోకి వచ్చింది. ముఖ్యంగా తిరుమలకు, బెంగళూరుకు వెళ్లేవారు ఈ ఆరు లేన్ల హైవేపై దూసుకెళ్లొచ్చు. కోస్తాంధ్ర జిల్లాల నుంచి తిరుపతికి వెళ్లేవారికి ఇది తీపికబురు. తిరుపతి, తిరుమల, బెంగళూరు వైపు వెళ్లేవారికి నాయుడుపేట-రేణిగుంట మధ్య ప్రయాణం అంటే నరకంగా ఉండేది. రెండు లైన్లు కావడం, వాహనాల రద్దీ, రోడ్డు కూడా అధ్వాన్నంగా ఉండటంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందిపడ్డారు. ఈ రోడ్డులో రోడ్డు ప్రమాదాలూ ఎక్కువగా జరిగేవి.. కేవలం 57 కిలో మీటర్లు ప్రయాణించేందుకు ఏకంగా రెండు నుంచి మూడు గంటల సమయం పట్టేది.ఈ నాయుడుపేట-రేణిగుంట మధ్య ఇప్పుడు ఆరు లైన్ల జాతీయ రహదారి అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు 71వ నేషనల్ హైవే విస్తరణ పూర్తికావడంతో తిరుపతి, బెంగళూరు వెళ్లే వాహనాల రాకపోకలను అనుమతిస్తున్నారు. ఈ రోడ్డు అందుబాటులోకి రావడంతో కేవలం గంటలోపే 57 కిలో మీటర్లు ప్రయాణించి తిరుపతికి చేరుకోవచ్చు. అంతేకాదు ఈ నేషనల్ హైవే కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారిలో నాయుడుపేట దగ్గర మొదలవుతుంది. ఆ తర్వాత శ్రీకాళహస్తి, ఏర్పేడు మీదుగా కడప-రేణిగుంట-చెన్నై నేషనల్ హైవేలోని రేణిగుంటకు సమీపంలో ఈ రోడ్డుకు కనెక్ట్ అవుతుంది.2020 డిసెంబరులో రూ. 1,931 కోట్లతో దీని నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ రాగా.. 2022 జనవరి 31నుంచి పనులు ప్రారంభించారు. ఇప్పుడు దాదాపు పనులన్నీ పూర్తి కావడంతో వాహనాలను అనుమతిస్తున్నారు. చెన్నై-కోల్‌కతా నేషనల్ హైవే 16లో కలిసేలా నాయుడుపేట దగ్గర ట్రంపెట్ ఇంటర్‌ఛేంజ్ నిర్మాణం చేశారు.. రేణిగుంట దగ్గర రౌండ్ అబౌట్.. శ్రీకాళహస్తి, ఏర్పేడు దగ్గర బైపాస్‌ల నిర్మాణం జరిగింది. స్థానికంగా వెళ్లే వాహనాలు ఈ హైవే మీదకు రాకుండా రెండు వైపులా సర్వీస్ రోడ్లు కూడా ఉన్నాయి.. వీటిని కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ హైవేలో కార్లు గంటకు 100 కిలోమీటర్ల వేగం.. లారీలు, బస్సులు గంటకు 80 కిలో మీటర్ల వేగంతో ప్రయాణించేలా డిజైన్ చేశారు.'ఈ హైవేలో ఏడు మెయిన్ బ్రిడ్జిలు, 10 చిన్న బ్రిడ్జిలు, మూడు ఆర్వోబీలు, ఆరుచోట్ల వెహికల్ అండర్‌పాస్‌లు ఉన్నాయి. మీడియన్ నుంచి మొదటి లైన్‌ను కార్ల వంటి లైట్ మోటారు వాహనాల కోసం, రెండో లైనును లారీలు, బస్సుల కోసం, చివరన ఉండే మూడో లైన్ అత్యధిక లోడుతో, ఎక్కువ చక్రాలు ఉండే భారీ వాహనాలకు కేటాయింపు. అలాగే మీడియన్‌లో మొక్కలు, గడ్డి పెంచేందుకు డ్రిప్ ఏర్పాటు. బ్రిడ్జిలు, , అప్రోచ్‌లు, సర్వీస్ రోడ్లలో గ్రామాలున్న చోట, క్రాస్‌రోడ్స్ దగ్గర లైటింగ్ ఏర్పాటు. ఏర్పేడు వద్ద టోల్‌ప్లాజా ఏర్పాటు' చేసినట్లు ఈ రోడ్డు పనులు చేపట్టిన సంస్థ వైస్‌ప్రెసిడెంట్ రాంబాబు తెలిపారు.

## తిరుమలకు సొంత వాహనంలో వెళుతున్నారా.. ఈ విషయం తెలుసుకోండి, ఇబ్బంది పడొద్దు

అమరావతి : తిరుమల శ్రీవారి ఆలయంలో.. జనవరి 10వ తేది నుంచి 19వ తేది వరకు నిర్వహించనున్న పది రోజుల వైకుంఠద్వార దర్శనాలకు భక్తుల్ని అనుమతిస్తారు. ఈ మేరకు టీటీడీ భారీ ఏర్పాట్లు చేసింది.. వీఐపీలు, భక్తులు కోసం పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. యంబీసీ, ఔటర్ రింగ్ రోడ్ , రామ్ భగీచా ఏరియా, పరకామణి భవనం, అర్చక నిలయం సమీపంలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. ఈ పార్కింగ్ ప్రాంతాలను టీటీడీ ఈవో పరిశీలించారు.తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు జనవరి 10 తేదీ నుంచి 19తేదీ వరకు పది రోజులు జరగనున్నాయి. ఈ మేరకు తిరుమలలో చేస్తున్న ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లను టీటీడీ ఈవో జే శ్యామలరావు, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, అడిషనల్ ఎస్పీ రామకృష్ణలతో కలసి పరిశీలించారు. వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పార్కింగ్ కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఈవో అధికారులను ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి రోజు సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిలు, మంత్రులు, టీటీడీ బోర్డు సభ్యులకు రాబ్ భగీచా సర్కిల్ అలైటింగ్ పాయింట్ కేటాయించారు. వీరిని సుపథం నుండి దర్శనాలకు అనుమతిస్తారు. వీరికి రాబ్ భగీచా బస్టాండ్ కిందవైపున పార్కింగ్ ఏర్పాటు చేయగా రామ్ భగీచా బస్టాండ్ వద్ద పికప్ పాయింట్ కేటాయించారు.అదేవిధంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విప్ లు, కార్పొరేషన్ చైర్మన్లకు ఏటీసీ సర్కిల్ వద్ద అలైటింగ్ పాయింట్ ఏర్పాటు చేయగా ఏటీసీ సర్కిల్ లోని వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 మెయిన్ గేటు నుండి దర్శనాలకు అనుమతిస్తారు. వీరికి ఎంప్లాయిస్ క్యాంటీన్ వెనుక వైపు పార్కింగ్ ఏర్పాట్లు చేయగా రామ్ భగీచా బస్టాండ్ వద్ద పికప్ పాయింట్ కేటాయించారు. అఖిల భారత సర్వీసు అధికారులకు, ఇతర సీనియర్ అధికారులకు ఏటీసీ సర్కిల్ లో అలైటింగ్ పాయింట్ కేటాయించగా వీరిని వైకుంఠం క్యూకాంప్లెక్స్-1 వద్ద ఉన్న ఎల్-2 గేట్ నుండి దర్శనాలకు అనుమతిస్తారు. వీరికి నందకం, వకుళామాత విశ్రాంతి గృహాల పరిసరాలు, ఫైర్ స్టేషన్ వెనుకవైపు పార్కింగ్ ఏర్పాటు చేయగా పరకామణి భవనం, నందకం వద్ద పికప్ పాయింట్ కేటాయించారు.శ్రీవాణి ట్రస్టు దాతలకు ఏటీసీ వద్ద అలైటింగ్ పాయింట్ కేటాయించగా ఫుట్‌పాత్ హాల్ నుంచి దర్శనాలకు అనుమతిస్తారు. వీరికి వరహాస్వామి గెస్ట్ హౌస్ కు ఎదురుగా ఉన్న సేవా సదన్ వద్ద పార్కింగ్, పికప్ పాయింట్ లను కేటాయించారు. ఇతర దాతలకు ఏటీసీ సర్కిల్ వద్ద అలైటింగ్ పాయింట్ కేటాయించగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ లోని రూ.300 ప్రత్యేక దర్శన టికెట్ల హాల్ నుండి దర్శనాలకు అనుమతిస్తారు. వీరికి ఎన్-6 గేటు వద్ద పార్కింగ్, పికప్ పాయింట్లను కేటాయించారు. అలాగే ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులను ఏటీసీ సర్కిల్ లోని స్టోన్ ఆర్చ్ నుంచి, ఎస్ఎస్డీ టోకెన్లు కలిగిన భక్తులను కృష్ణతేజ సర్కిల్ నుంచి క్యూలైన్లలలో దర్శనాలకు అనుమతించనున్నారు. తిరుమలలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా దాదాపు 12 వేల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. టికెట్లపై ఎంట్రీ పాయింట్, అలైటింగ్ పాయింట్, పార్కింగ్ పాయింట్, పికప్ పాయింట్ వివరాలు ముద్రణ. ఆ వివరాల మేరకు తమకు కేటాయించిన సమయానికే వాహనాల్లో రావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మరింత బాధ్యతాయుతంగా మెరుగైన సేవలు అందించాలని టీటీడీ జేఈవో గౌతమి సూచించారు. శ్వేతా భవనంలో డిప్యుటేషన్‌పై రానున్న సిబ్బందికి జరిగిన శిక్షణలో టీటీడీ జేఈవో, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు పలు సూచనలు చేశారు. క్యూలైన్లలోకి వచ్చిన భక్తులకు సంయమనం పాటించి టోకెన్లు జారీ చేయాలన్నారు జేఈవో గౌతమి. భక్తుల పట్ల క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. టోకెన్లు జారీకి కావాల్సిన మౌళిక సదుపాయాలైన కంప్యూటర్లు , ప్రింటర్లు, కెమెరాలు, ఆధార్ కార్డు గుర్తించేలా తదితర ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యం మేరకు క్యూలైన్లు, బారికేడ్లు, మంచినీరు, మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు చేశామన్నారు.అనంతరం తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి ఆమె తిరుపతిలోని టోకెన్లు జారీ కేంద్రాల్లోని కౌంటర్లను తనిఖీ చేశారు. తిరుపతి, తిరుమలలో ఉన్న సెంటర్లలోని కౌంటర్స్ లలో కావాల్సిన ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు ఎస్పీ సుబ్బరాయుడు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా సరైన పద్ధతిలో హోల్డింగ్ పాయింట్స్, క్యూలైన్స్ లను టీటీడీ ఏర్పాటు చేసిందన్నారు. భక్తులు తొందరపాటుకు గురికాకుండా క్యూలైన్లోకి వచ్చి టికెట్లు తీసుకొని చాలా సునాయాసంగా సురక్షితంగా వెళ్లాలని కోరారు. భద్రతా చర్యలో భాగంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు టికెట్ల కోసం వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోణ, ఇందిరా మైదానం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.

# వైఎస్ జగన్‌కు భారీ ఊరట.. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక ఆదేశాలు, లైన్ క్లియర్



అమరావతి :ఏపీ హైకోర్టులో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఉపశమనం లభించింది. ఐదేళ్ల కాలపరిమితితో ఆయనకు పాస్‌పోర్టు ఇవ్వాలని కోర్టు పాస్‌పోర్టు అధికారులను ఆదేశించింది.. ఈ మేరకు పాస్‌పోర్టు పొందేందుకు అవసరమైన ఎన్‌వోసీని జారీ చేసింది. యూకేలో ఈ నెల 16న జరగనున్న కుమార్తె స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు అనుమతి ఇచ్చింది. ఎన్‌వోసీ కోసం జగన్ వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ విజయవాడ ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి హైకోర్టులో ఊరట దక్కింది. జగన్ పాస్‌పోర్ట్ పొందేందుకు హైకోర్టు ఎన్వోసీ (నిరభ్యంతర పత్రం) జారీ చేసింది. ఈ మేరకు జగన్‌కు ఐదేళ్ల కాలపరిమితితో పాస్‌పోర్ట్ ఇవ్వాలని సంబంధిత అథారిటీని ఆదేశించింది. అలాగే వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు కూడా హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నెల 16న యూకేలో జరగనున్న కుమార్తె డిగ్రీ పట్టా ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వైఎస్ జగన్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఈ నెల 4న ఎన్వోసీ కోసం జగన్ వేసిన పిటిషన్‌ను కొట్టేస్తూ విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్ని రద్దు చేసింది.విజయవాడ ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో మంత్రి నారాయణ దాఖలు చేసిన పరువు నష్టం కేసు విచారణ హాజరు నుంచి జగన్‌ను మినహాయిస్తూ హైకోర్టు గతేడాది నవంబర్ 12న ఉత్తర్వులు ఇచ్చింది.. ఈ విషయాన్ని కూడా కోర్టు గుర్తు చేసింది. తాజాగా పాస్‌పోర్టు పొందే నిమిత్తం ఎన్వోసీ జారీ చేసేందుకు విజయవాడ ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు అడ్డంకి ఏమి లేదని హైకోర్టు తెలిపింది. విజయవాడ ప్రత్యేక కోర్టు జగన్ విజ్ఞప్తిని తిరస్కరిస్తూ పేర్కొన్న కారణాలు చెల్లవని హైకోర్టు పేర్కొంది.గతేడాది నవంబర్ 29న తన పాస్‌పోర్టు కాలపరిమితి ముగిసిందని.. పాస్‌పోర్టు పొందే ందుకు ఎన్వోసీ జారీ చేయాలంటూ వైఎస్ జగన్ విజయవాడ ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేయగా కోర్టు కొట్టేసింది. వైఎస్ జగన్ ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించగా.. ఈ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును ఇచ్చింది. మొత్తానికి వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు లైన్ క్లియర్ అయ్యింది. ఇటు వైఎస్ జగన్ హైదరాబాద్ నాంపల్లి సీబీఐ కోర్టులో విదేశీ పర్యటనకు అనుమతించాలని పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై క్లారిటీ రావాల్సి ఉంది. వాస్తవానికి వైఎస్ జగన్ రెండు నెలల క్రితమే విదేశాలకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు.. కానీ పాస్‌పోర్ట్‌కు సంబంధించిన సమస్యలతో వాయిదా పడింది.

# మోదీ రాక వేళ పవన్‌కు షర్మిల తాజా డిమాండ్..!



అమరావతి : ప్రధాని మోదీ విశాఖ పర్యటన రాజకీయంగా ఆసక్తి పెంచుతోంది. పలు కార్యక్రమాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. విశాఖలో భారీ రోడ్ షో కు ఏర్పాట్లు జరిగాయి. సీఎం చంద్రబాబు, పవన్ తో సహా ప్రధాని రోడ్ షో లో పాల్గొంటారు. దాదాపు రెండు లక్షల కోట్ల విలువైన పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇదే సమయంలో ప్రధాని పర్యటన పైన రాజకీయం గానూ కొత్త డిమాండ్లు తెర మీదకు వస్తున్నాయి. పీసీసీ చీఫ్ షర్మిల విశాఖ లో ప్రధాని పర్యటన వేళ కీలక వ్యాఖ్యలు చేసారు.

షర్మిల స్పందన : ప్రధాని విశాఖ పర్యటన వేళ పీసీసీ చీఫ్ షర్మిల స్పందించారు. ప్రధాని మోదీ, చంద్రబాబు పైన ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్‌ప్లాంట్, కడప స్టీల్ ప్లాంట్, ఉద్యోగాలు, పోలవరం అంశాలను ప్రస్తావించారు. చంద్రబాబు మోడీ కోసం ఎదురు చూస్తుంటే.. ఆయన ఇచ్చిన వాగ్దానాల కోసం రాష్ట్రం ఎదురు చూస్తోందని పేర్కొన్నారు. విభజన హామీలపై చేసిన మోసాలపై నిలదీసేందుకు ప్రజానీకం ఎదురు చూస్తోందన్నారు. తిరుపతి వేదికగా చంద్రబాబు సమక్షంలోనే రాష్ట్రానికి 10 ఏళ్లు ప్రత్యేక హోదా అన్నారని గుర్తుచేశారు. కానీ 10 ఏళ్లు కాదు 15 ఏళ్లు కావాలని బాబు అడిగిన అంశాన్ని షర్మిల ప్రస్తావించారు.

అమలు చేయలేరా : ఇప్పటి వరకు పలు సందర్భాల్లో చెప్పిన మాటలు కోటలు దాటాయి తప్పిస్తే.. చేతలకు దిక్కులే దంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి సంజీవని లాంటి హోదా హామీని అందరూ కలిసి పక్కన పెట్టారని ఆరోపించారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిన పాపాన పోలేదని పేర్కొన్నారు. ఢిల్లీని తలదన్నే రాజధాని కట్టలేదని.. పారిశ్రామిక కారిడార్ల స్థాపన జరగలేదని విమర్శించారు. 10 ఏళ్లు దాటినా పోలవరం నుంచి చుక్క నీరు పారలేదని విమర్శించారు. కడప స్టీల్ కట్టలేదని... విశాఖ ఉక్కును రక్షించలేదని దుయ్యబట్టారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల్లో కనీసం లక్ష ఉద్యోగాలు కూడా రాష్ట్రానికి ఇచ్చింది లేదన్నారు.

పవన్ కు డిమాండ్ : విశాఖకు వస్తున్న ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. విశాఖ వేదికగా ప్రధానితో ప్రత్యేక హోదా ప్రకటన చేయించాలని షర్మిల డిమాండ్ చేసారు. అదే విధంగా విభజన హామీలపై క్లారిటీ ఇప్పించాలన్నారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ లేదని మోదీతో పలికించాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అదే సమయంలో స్టీల్ ప్లాంట్ కు మద్దతుగా నిరసనలు కొనసాగుతున్న వేళ పోలీసు అధికారులు అప్రమత్తం అయ్యారు. నిరసనలకు దిగే అవకాశం ఉన్న వారి పైన నిఘా పెట్టారు. విశాఖ కేంద్రంగా మోదీ చేసే ప్రకటన పైన రాజకీయంగా ఉత్కంఠ కొనసాగుతోంది.

# కొత్త మద్యం షాపులకు మరో నోటిఫికేషన్ - ఫీజులపై తాజా నిర్ణయం..!




అమరావతి : ఏపీలో మరిన్ని మద్యం షాపులు రానున్నాయి. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీ అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పాత మద్యం బ్రాండ్లన్నీ అందుబాటులోకి తీసుకొస్తూ మద్యం దుకాణాలు కొనసాగుతు న్నాయి. ఇదే సమయంలో రాష్ట్రంలో పది శాతం దుకాణాలు కల్లు గీత వర్గాలకు కేటాయిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇప్పుడు 340 మద్యం దుకాణాలను కల్లు గీత వర్గాలకు దక్కేలా ప్రభుత్వం తాజా నోటిఫికేషన్ జారీకి రంగం సిద్ధం చేసింది.

నోటిఫికేషన్ : ఏపీలో కొత్తగా మరో 340 మద్యం దుకాణాలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు 10 శాతం దుకాణాలు కల్లు గీత వర్గాలకు కేటాయించనున్నారు. ఇందులో భాగంగా శెట్టిబలిజ, ఈడిగ, గౌడ, యాత, గౌడ్, శ్రీశయన, శెగిడి, గౌండ్ల, గామల్ల కులాలకు మొత్తం 340 మద్యం దుకాణాలను రిజర్వు చేశారు. అదేవిధంగా ఏ జిల్లాలో ఏ ఉప కులానికి ఎన్ని షాపులు కేటాయించాలో కూడా ఇప్పటికే నిర్ణయించారు. వీటికి సంబంధించి ఎక్సైజ్‌శాఖ ప్రతిపాదనలు సైతం సిద్ధం చేసి ప్రభుత్వం కోసం నివేదిక ఇచ్చింది. ప్రభుత్వం నుంచి అధికారికంగా ఆమోదం రాగానే నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

ప్రత్యేక పరిశీలన : ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉండే సొండి కులస్థులకు 4 దుకాణాలను కేటాయించాలని నిర్ణయించారు. అదే విధంగా సీఎం చంద్రబాబు ప్రకాశం జిల్లాలో పర్యటనలో భాగంగా ఓ కుటుంబానికి ఇచ్చిన హామీ మేరకు వారికి ఒక దుకాణాన్ని రిజర్వు చేయనున్నారు. గీత కార్మిక కులాల కోసం కేటాయిం చిన మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, లైసెన్సుల కేటాయింపు ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలోగా అవి ప్రారంభం అయ్యేలా అధికారులు కార్యాచరణ ఖరారు చేసారు. వీరికి కేటాయించే దుకాణాల ఫీజు అన్ రిజర్వుడు దుకాణాల లైసెన్సు ఫీజులో సగం మాత్రమే ఉంటుంది.

ఫీజులు ఖరారు : అన్ రిజర్వుడు కేటగిరీలో ఉన్న దుకాణాలకు ఆయా ప్రాంతాల జనాభాను బట్టి రూ.50 లక్షల నుంచి రూ.85 లక్షల వరకూ లైసెన్సు రుసుము వసూలు చేస్తున్నారు. కానీ గీత కార్మికుల కోసం కేటాయించిన దుకాణాలకు మాత్రం అందులో సగం రూ.25 లక్షల నుంచి రూ.42.50 లక్షలు మాత్రమే ఉండనుంది. ఈ గీత కార్మిక కులాలకు కేటాయించిన దుకాణాలకు 2026 సెప్టెంబరు 30వ తేదీ వరకూ లైసెన్సులు జారీ చేయనున్నారు. ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చు. దీనికి తిరిగి చెల్లించని దరఖాస్తు రుసుము రూ.2 లక్షలుగా ఉంటుంది.

# Prashant Kishor's Jansuraj: A new political force or BJP's strategic move in Bihar?

As the 2025 assembly elections approach, the big question remains: Can Kishor truly reshape Bihar's political future, or is his role simply to disrupt opposition unity?Prashant Kishor, a name synonymous with political strategy, has made his debut in Bihar politics with the launch of his party, Jansuraj. Drawing an analogy to a potter, Kishor likens his work to shaping the best clay into something meaningful, declaring, "We are bringing forward the best people of society. My role is to make this party win. I am in the role of a sutradhar (narrator); I have announced after the formation of the party that I will not run it. The party people will run the party."This declaration, however, has done little to quell speculations about his aspirations. Rumors abound that Kishor is vying for the post of Chief Minister, a claim he repeatedly denies. "I am not contesting the elections," he insists. "I do not feel like contesting, but if the party decides that only I can secure a seat, then it will be a collective decision. I am not bigger than the party."Despite his assertions, Kishor's entry into Bihar politics has stirred discussions about the impact of Jansuraj on the state's political landscape, particularly in the context of the 2025 assembly elections. Questions loom: will his party weaken the NDA or the INDIA alliance? Political analysts suggest that Kishor, with his background as a strategist for both Prime Minister Narendra Modi and Chief Minister Nitish Kumar, could be a disruptive force. Some even speculate that he might be a BJP-backed "pawn," designed to fragment opposition votes, a claim fueled by his apparent inability to align with the Congress or RJD leadership.Kishor's criticisms of Nitish Kumar's governance have been particularly sharp. He has lambasted Kumar's leadership style, though his past affiliations with the BJP have also fueled skepticism. Adding to the intrigue, JDU leaders have dismissed Kishor's efforts as insignificant.JDU, meanwhile, continues to champion causes like the nationwide caste census and the "One Nation, One Election" policy. It also plans to hold a workers' meeting in Nalanda on January 20, 2025, to gauge its position before the elections. JDU's reliance on caste-based politics, particularly its focus on Mahadalits, underscores its strategy for retaining relevance. Recognizing the centrality of caste and community dynamics in Bihar politics, Kishor has crafted his approach accordingly. His first major move was targeting the Muslim and backward caste vote banks, which collectively account for 53.8 per cent of the electorate. To solidify his position, he announced plans to field more candidates from Muslim and extremely backward communities in the upcoming elections. The appointment of a Dalit as Jansuraj's first



working president further underscored this strategy.This decision, however, drew criticism, with some perceiving it as an overt counter to JDU's Mahadalit card. Kishor's emphasis on Dalit representation, though a significant gesture, was met with resistance from sections of the political spectrum.Before launching Jansuraj, Kishor spent two years traveling across Bihar, conducting a padayatra and engaging in public dialogues in villages and towns. His campaign drew heavily from the ideas of Mahatma Gandhi and Rabindranath Tagore, echoing a narrative of grassroots empowerment. However, his advocacy for ending Bihar's liquor prohibition—a policy closely associated with Nitish Kumar's governance—has sparked controversy. Critics argue that this stance contradicts Gandhian principles and exposes Kishor to allegations of opportunism.Despite the criticisms, Kishor's efforts signal a genuine attempt to address Bihar's long-standing issues. Bihar has long grappled with challenges like unemployment, poor infrastructure, and rising crime. Kishor positions Jansuraj as a platform to tackle these problems, but whether he can deliver remains to be seen. Kishor's focus on marginalised communities, grassroots dialogue, and inclusive leadership sets a distinct tone. However, his political credibility and ability to translate ideas into action will be closely scrutinized.As the assembly elections approach, the political battlefield in Bihar is becoming increasingly dynamic. JDU's focus on its traditional voter base and initiatives like the caste census may clash directly with Jansuraj's appeal to similar demographics. Meanwhile, speculation about Kishor's BJP connections and his critique of Nitish Kumar suggest that his presence will influence alliances and electoral strategies across the board.Prashant Kishor's entry into Bihar politics marks a significant shift. By forming Jansuraj, he has sought to disrupt the status quo and present a new alternative. However, whether he can truly emerge as a transformative leader or will merely fragment votes remains the critical question.

# ten Meaningful Resolutions for 2025

The dawn of a new year provides a blank canvas to rewrite your story, redefine your priorities, and reimagine the future. In 2025, seize this opportunity by setting resolutions that not only align with your aspirations but also enhance your quality of life. This year calls for more than just ambitious declarations – it demands realistic, sustainable changes that can truly transform our lives. Here are ten meaningful resolutions worth keeping making 2025 your best year yet.




1. Digital Wellness Revolution: The first and foremost is to break free from screen addiction by implementing a "sunset hour" for devices. Keeping aside one hour before bedtime for offline activities like reading or meditation will definitely help in improving both sleep quality as well as mental health.

2. Financial Intelligence Upgrade: Financial stability is a key component of a stress-free life. Start by evaluating your spending habits and creating a realistic budget by dedicating at least 30 minutes weekly to learning about investments and financial planning. By aiming to save consistently and work towards reducing debt, setting financial goals can provide clarity and motivation.

3. Sustainable Living Practices: As global awareness of environmental challenges grows, adopting sustainable habits is more important than ever. By transforming your environmental impact through practical steps such as switching to reusable products, adopting a plant-based meal day, and calculating your monthly carbon footprint to identify areas for improvement.

4. De-clutter your space: A cluttered environment often mirrors a cluttered mind. Take time in 2025 to organize and declutter your living and working spaces. Try working towards donating or recycling items that are no longer in need and creating systems to maintain the same.

5. Relationship Enrichment: Human connections are the bedrock of happiness and fulfilment. This year, try making a conscious effort to nurture your relationships with family, friends, and colleagues.

6. Physical Health Revolution: Developing regular physical activity is the cornerstone of good health. In 2025, move a daily habit. Whether it's strength training, yoga, swimming, or brisk walking, find an activity you enjoy and stick to it. Aim for at least 150 minutes of moderate-intensity exercise per week to improve cardiovascular health, strengthen muscles, and boost mental well-being.

7. Mental Fitness Focus: A positive mindset can transform your experiences. In 2025, focus on the good in every situation, practice self-compassion, and surround yourself with uplifting individuals. Integrate daily mental health practices such as five minutes of mindfulness, gratitude journaling, or therapeutic creativity. Positivity fuels resilience and empowers you to overcome challenges with grace.

8. Knowledge Expansion: Read one book monthly on subjects outside your comfort zone. This broadens perspectives and keeps your mind agile in our rapidly changing world.

9. Community Engagement: Helping others fosters a sense of purpose and connection. Find a cause you care about and dedicate time or resources to it. Community service not only helps others but also provides networking opportunities and personal fulfilment. Volunteering not only benefits those in need but also enriches your own life with meaning and fulfilment.

10. Creative Expression: Dedicate time weekly to any form of creativity – writing, painting, music, or crafts. Creative outlets reduce stress and enhance problem-solving skills. As we embrace 2025, let's move beyond traditional resolution-setting and focus on creating meaningful, lasting changes that enhance both our personal growth and our impact on the world around us.

# Farmers shunning use of nano-urea despite promotion

Despite a strong push from the government and ambitious targets for production and adoption, the fiscal year 2023-24 witnessed a sharp 43 per cent drop in nano-urea salesLast year, around this time, the Union Minister for Chemicals and Fertilisers Mansukh Mandaviya had said "Consumption of urea this fiscal (read: FY 2023-24) is likely to be 8 percent less than in FY 2022-23 due to the use of its liquid nano variant. Because of this and higher domestic production, import of urea, the soil nutrient that accounts for 70 percent of the fertilizer subsidy bill, declined more than a fifth on year in 2023. Further spread of nano urea consumption and the start of a new large urea plant (Talcher in Odisha) by September 2023 would lead to elimination of imports in two-three years".Nano-urea is urea in the form of a nanoparticle containing nitrogen particles of 20-50 nanometres (nm) in size. It provides nitrogen or 'N' to plants in liquid form as an alternative to conventional urea which is mostly supplied as prill (it is a small diameter, spherical white solid). The minister's statement pointed towards the commitment of the government to promote the use of nano-urea so that imports of conventional urea are brought down to eliminating it. However, according to data from the Fertiliser Association of India (FAI) – an umbrella body of the fertilizer industry – the sales of Nano urea plummeted by nearly 43 per cent during FY 2023-24 (this happened after growing by a significant 62 per cent during FY 2022-23). Meanwhile, the total production of Nano urea during FY 2023-24 was 81 per cent less than in the previous FY.The manufacturers knew that there wouldn't be much demand for it; so they reduced the output even as its production capacity rose by 59 per cent.Why did the sales of Nano-urea decrease? But, before that, we need to understand why the government is so keen to promote its use.The beauty of nano-urea lies in its ultra-small size and high surface area (10,000 times over 1 mm urea prill), which enable easy absorption by plant leaves. These particles enter the plant through cuticular pores, or stomata, and then penetrate the cell membranes through endocytosis. Once inside the cell, these release nutrients slowly and ensure full absorption by eliminating waste that normally happens with conventional means. The innovator namely Nano Biotechnology Research Centre (NBRC) of the Indian Farmers Fertiliser Cooperative Limited (IFFCO) claims its efficiency (a measure of how much of the 'N' supplied from it is absorbed by the plant) is over 80 per cent against around 40 per cent for the conventional stuff.The use of nano-urea also results in higher crop yield by 3-16 per cent when compared to traditional urea. Moreover, unlike the latter which raises environmental concerns including nitrate leaching, global warming, ozone layer depletion, and groundwater pollution, the former causes less soil, water and air pollution. According to a study, two foliar sprays of nano-urea curtailed nitrogen load by 25 per cent, besides reducing the greenhouse gas (GHG) emission from 164.2 to 416.5 kg CO2-eq ha-1 under different crops.A more startling claim made by IFFCO/NBRC is that a 500-ml bottle of nano-urea is equivalent to a 45-kg bag of conventional urea.The latter contains 46 percent N nutrient, or 20 kg (45×0.46). In contrast, the former contains 4 per cent N, or 20 grams (500x.04). The equivalence between the two means that urea in nano-form with a mere 20 grams can achieve what conventional urea does with 20 kg - a gap of 1000 times in efficiency.It is this monumental difference in efficiency that also enables the manufacturer to deliver a 500-ml bottle of nano-urea to farmers for Rs 240 without any subsidy support.In contrast, the cost of supplying equivalent conventional urea in a 45 kg bag, is over eleven times at around Rs 2650 (while, this figure is for imported urea, even for urea produced domestically, the cost is substantially higher and varies from unit to unit), the Government has to give a subsidy of Rs 2410 to make available to the farmer at the same price of Rs 240.There being 22.22 bags in a ton of urea (1000/45), the subsidy on the import of a ton of conventional urea comes to Rs 53,550 (2410×22.22).If we were to replace one million tons of imported urea with nano-urea which doesn't require any subsidy support, the government would save Rs 53,550 million or Rs 5355 crore. Mandaviya had kept a target of producing about 55 million bottles of nano-urea during FY 2023-24 which replaces 2.5 million tons of conventional urea. This would yield savings of around Rs 13,400 crore in subsidy.Around 600 cubic metres of natural gas (NG) is needed to produce a ton of conventional urea. For generating the same effect through the nano-urea - given the efficiency difference of 1000 times, the requirement of NG would be a mere 0.6 cubic meters (600/1000). This would lead to huge savings in the import of gas (currently, India imports one-third of its requirement for domestic urea production). Drastic reduction in load on infrastructure will be a bonus. Imagine the impact of handling, moving, storing and delivering a 500 - ml bottle of nano-urea vis-à-vis a bag of conventional urea containing 45,000 grams of the material.The use of nano-urea thus offers unprecedented possibilities in terms of not just a substantial reduction in fertilizer subsidy but also trimming excess consumption of urea thereby reducing the imbalance in fertilizer use improving soil health, and helping achieve the environment-related goals. Additional benefits will accrue by way of savings in foreign exchange outgo, and a reduction in the current account deficit. What explains the setback during FY 2023-24?Reportedly, the industry's argument that the fall in production and sales was due to 'the launch of new products such as Nano urea plus, with a higher concentration of nitrogen and reduction in sales of earlier variants of Nano urea that had lower nitrogen concentration' is untenable. This is because whatever the level of 'N' concentration, fundamentally the product remains 'Nano-urea'. Another explanation is that 'the drop in sales coubecausee fact that farmers had bought large quantities of Nano urea in the previous years' doesn't cut ice. Farmers generally are not prone to stocking fertilizer material as the majority of them just don't have the wherewithal to hold stocks.A third possibility that lower domestic sales could be due to the export of nano-urea doesn't make sense. For a country that depends heavily on imports and even incurs huge subsidies, why would the government allow exports? The industry, however, concedes that there was unsold inventory with dealers and that might have impacted sales during 2023-24. This shows that even during 2022-23, farmers didn't lift nano-urea to the extent revealed by the sales

# India's Gorkha Brigade: A legacy at crossroads


The iconic Gorkha Brigade faces an uncertain future with the freeze on Nepal domiciled Gorkha recruitment under the Agnipath scheme The press and media are flooded with stories about Nepal Domiciled Gorkha soldiers and their imperiled future in the Indian Army under the Agnipath scheme. With the last NDG in India's Gorkha Brigade likely to retire around 2045-50, it is possible two Gorkha soldiers could confront each other in Doklam, or elsewhere along the LAC should NDGs start joining the PLA. Traditionally, they have joined the British Army since the early 19th century, later the Singapore Police and Brunei Army and still later, the French Foreign Legion and the Russian Army (around 15,000 according to Al Jazeera news). Soldiering is in their blood with the first choice always and every time, the British Army has pampered as well as exploited them. On 10 November 2024, Kathmandu Post carried a front-page picture of impeccably smart Gorkhas at an attestation parade in the UK. Three brothers in a Nepali family could still be in British, Indian and Nepalese armies in that order of preference. But Britain does not recruit Indian Domiciled Gorkhas. NDGs ceased joining the Indian Army for 5 years rendering hopelessly bleak the future of the Gorkha Brigade and a strategic glue that binds India and Nepal.Last year, in November and December, Indian and Nepalese Army Chiefs who became honorary Generals in each other's army spent a week in the other's country and were made much of. Last week, 1/11 Gorkha Rifles commanded



by Col JP Singh went for joint training with the Sri Sri Jung battalion of the Nepal Army at Saljhandi near the border town of Butawal. (With PLA Nepal Army does only platoon-level joint training restricted to Kathmandu Valley).No weapons are carried by either contingent as the host country provides them. No two sovereign armies and their Chiefs have such unique rapport. Despite the shared history, geography and historic links between the two countries and their armies, recruitment of NDGs has been frozen since India took the unilateral decision in June 2022 to change the terms of engagement that Kathmandu says violated Treaty arrangements. Curiously both countries have remained silent at the political and military levels. India's seniormost officer, Chief of Defence Staff, Gen Anil Chauhan from 11 Gorkha Rifles has been approached by several Gorkha veterans to try to break the stalemate but he is loath to approach PM/RM/NSA saying that the government 'has taken a political decision'. QEDIt is his responsibility to raise the decision-making process to the next level as other Army Chiefs in the past have done in the national interest. During the economic blockade in 2015, Gen Dalbir Singh was able to persuade PM Narendra Modi and FM Sushma Swaraj that prolonging the blockade would adversely affect the livelihood of Indian Army Gorkha ex-servicemen and families of serving soldiers in Nepal which in turn would impact bilateral relations. The blockade was ended but bilateral ties were seriously disturbed. After King Gyanendra conducted the Palace coup in 2004, India decided to stop the supply of lethal armaments to the Nepal Army which was fighting the Maoists.Then Army Chief, Gen JJ Singh, recommended against it. In a slanging match between MoD and EAM, Prime Minister Manmohan Singh upheld the embargo. On the other hand, Siachen, Army Chiefs had prevailed in convincing Singh not to budge over any withdrawal from or concessions on Siachen.In 1986, during the Gorkhaland movement in North Bengal, as a senior Gorkha officer who had been deployed there, I was invited to a meeting by Principal Secretary to PM, Sarla Grewal along with Deputy Chief of Army Staff, Lt Gen Rawat for discussion on the violence and our response.In the higher direction of war in 1971, PM Indira Gandhi consulted Field Marshal Sam Manekshaw at every stage for planning and conduct of battle. In 1975, then Army Chief, Gen Gopal Bewoor, 11 Gorkha Rifles convinced Mrs Gandhi of the negative impact of stopping the recruitment of NDGs. So this is not the first time that the absurd idea of ending NDG recruitment has come up. But this time government decided on NDGs that CDS accepted..Lt Gen Sanjeev Chauhan is the senior officer and President Gorkha Brigade which meets annually in February in a unique assembly of seven Gorkha regiments to discuss professional matters. On recruitment of NDGs, they too are stuck at the Army Chief/CDS level.Two years ago, I wrote a letter on strategic loss accruing from altered rules of NDG recruitment to the Principal Secretary to the PM, PK Mishra. No acknowledgement nor reply was received. Service Chiefs in the past have been willing and able to advise political authority on military matters. The consultative process has stopped with this government.On December 15, 2024, while inaugurating India's World magazine, Foreign Minister Jaishankar conspicuously omitted to mention national security or the military component of international relations as part of India's foreign policy vision. Answering a question last year on why no NDG recruitment he said foreign policy is determined by India's national interest and not that of any other country, implying Nepal. India's national interests in terms of defence and security are entwined with those of Nepal with whom New Delhi claims a special relationship which Kathmandu mildly reaffirms. It was Modi who said in Nepal's Parliament in 2014 that India has fought no war where Nepalese blood was not shed. India-Nepal relations are written in blood.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM







# స్టార్ ప్లేయర్‌కు సర్జరీ విజయవంతం - ఛాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్‌కు దూరం



గాయం కారణంగా కొద్ది రోజుల నుంచి మైదానానికి దూరంగా ఉన్నాడు ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్. అయితే తాజాగా అతడు సర్జరీ చేయించుకున్నాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో తెలిపిన అతడు, తనని తాను బయోనిక్ మ్యాన్ గా అభివర్ణించుకున్నాడు. శస్త్రచికిత్స విజయవంతంగా జరిగిందని పేర్కొన్నాడు.

**ఫిజికల్ గా డ్యామేజ్**

డిసెంబర్ లో న్యూజిలాండ్ తో జరిగిన మూడో టెస్ట్ లో స్టోక్స్ గాయపడ్డాడు. తొడకండరాల గాయం కారణంగా అతడు మైదానాన్ని వీడాల్సి వచ్చింది. అప్పుడే తనకు శస్త్రచికిత్స జరగనుందని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు అధికారికంగా తెలిపింది. అయితే వాస్తవానికి స్టోక్స్ కు గతేడాది ఆగస్ట్ లోనే ది హండ్రెడ్ లీగ్ లో తొడకండరాల గాయం అయింది.మాంచెస్టర్ ఒరిజినల్స్ తో జరిగిన మ్యాచ్ లో నెథరన్ సూపర్ ఛార్జర్స్ తరఫున బరిలోకి దిగిన అతడు బ్యాటింగ్ చేసే సమయంలో గాయం బారిన పడ్డాడు. దీంతో అతడు రెండు నెలలు ఆటకు దూరమయ్యాడు. శ్రీలంకతో జరిగిన హోమ్ టెస్ట్ కు మిస్ అయ్యాడు. ఆ తర్వాత పాకిస్థాన్, న్యూజిలాండ్ పర్యటన కోసం ఫిట్ నెస్ సాధించేందుకు తీవ్రంగా శ్రమించాడు. కానీ న్యూజిలాండ్ పర్యటనలో మళ్లీ తొడకండరాల గాయం అతడిని వెంటాడింది. అయితే ఫిట్ నెస్ కోసం చేసిన ప్రయత్నం, తనను ఫిజికల్ గా డ్యామేజ్ చేసిందని స్టోక్స్ పేర్కొన్నాడు.

**అప్పటి వరకు ఫుల్ రెస్ట్**

ఇప్పుడు ఈ శస్త్రచికిత్స జరగడం వల్ల స్టోక్స్ మూడు నెలల వరకు ఆడలేడు. రిహ్యాబిలిటేషన్ లో ఉండనున్నాడు. అందుకే ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ప్రకటించిన ఇంగ్లాండ్ జట్టుకు కూడా ఎంపిక కాలేదు. ఐపీఎల్ 2025 కూడా అందుబాటులో ఉండలేదు. మొత్తంగా మే వరకు మళ్లీ టెస్ట్ క్రికెట్ లో ఆడలేదు. ఈ మూడు నెలల పాటు పూర్తి ఫిట్ నెస్ సాధించి, ఆ తర్వాత వేసవిలో క్రికెట్ ఆడనున్నాడు. అనంతరం జూన్ లో టీమ్ ఇండియాతో జరగబోయే టెస్ట్ సిరీస్ లోనూ బరిలోకి దిగుతాడు.

**త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు**

స్టోక్స్ తాజా సర్జరీ పోస్ట్ చూసిన క్రికెట్ అభిమానులు అతడు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా అతడికి కామెంట్లు పెడుతున్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ - టీమ్ ఇండియా స్టార్ పేసర్ దూరం!

ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ దగ్గర పడుతున్న నేపథ్యంలో టీమ్ ఇండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వెన్నునొప్పి కారణంగా బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో సిడ్నీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌కు దూరంగా ఉన్న పేసర్ బుమ్రా ఈ మెగా టోర్నీలోని కొన్ని మ్యాచ్ లకు దూరం కానున్నట్లు సమాచారం అందింది.భారత స్పీడ్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయపడిన సంగతి తెలిసిందే. బోర్డర్ గావస్కర్ సిరీస్, సిడ్నీ టెస్టులో అతడు వెన్ను నొప్పితో బాధపడ్డాడు. అయినప్పటికీ ఈ సిరీస్‌లో 32 వికెట్లు తీసిన ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును కూడా గెలుచుకున్నాడు. అయితే వర్క్‌లోడ్ పెరగడం వల్ల ఒత్తిడికి గురైన బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ మెడికల్ బృందం భావించింది. ఈ క్రమంలోనే ఫిబ్రవరిలో ప్రారంభం అయ్యే ఛాంపియన్స్ ట్రోఫీకి, అతడు అందుబాటులో ఉండే రీతిలో తీర్చిదిద్దాలని బీసీసీఐ అతడికి రెస్ట్ ఇచ్చేందుకు సిద్ధమైంది.దీంతో సొంతగడ్డపై జరిగే టీ20, వన్డే సిరీస్‌లకు అతడు దూరంగా ఉండనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఇంగ్లాండ్ తో సిరీస్ లకు మాత్రమే కాకుండా ఛాంపియన్స్ ట్రోఫీలోని గ్రూప్ స్టేజ్ మ్యాచ్ లకు కూడా అతడు అందుబాటులో ఉండే అవకాశం లేదని తెలిసింది. గాయం తీవ్రత ఎక్కువైతే ఈ గ్రూప్ స్టేజ్ మ్యాచ్ లకు మిస్ అయ్యే ఛాన్స్ ఉందని సమాచారం అందింది. టీమ్ ఇండియా నాకౌట్ స్టేజ్ కు చేరుకుంటే మాత్రం అతడు అందుబాటులోకి వస్తాడట. ఒకవేళ ఇదే కనుక నిజమైతే భారత జట్టు కు పెద్ద ఎదురుదెబ్బే. ఎందుకంటే గ్రూప్ స్టేజ్ లో పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ తో తలపడాల్సి ఉంటుంది.

మళ్లీ అదే పరిస్థితిబుమ్రా గాయంతో మ్యాచ్ లకు దూరం కావడం ఇదేం తొలిసారి కాదు. గతంలోనూ పెద్ద టోర్నమెంట్ లకు దూరమయ్యాడు. టీ20 ప్రపంచ కప్, ఆసియా కప్ వంటి పెద్ద పోరులకు అతడు అందుబాటులో లేడు. దీంతో భవిష్యత్ మేజర్ టోర్నమెంట్ ల కోసం, ఇప్పుడు బుమ్రాను జాగ్రత్తగా చూసుకోవడం బీసీసీఐకి పెద్ద సవాల్ గా మారింది.మరోవైపు బుమ్రా త్వరగా పూర్తి ఫిట్ నెస్ సాధించి కోలుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. అతడు ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉండాలని ఆశిస్తున్నారు. కాగా, ఇంగ్లాండ్ తో వైట్ బాల్ సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్లను బీసీసీఐ జనవరి 9 లేదా 10వ తేదీన ప్రకటించే అవకాశం

# పింక్‌లో అందాల రాశి జోరు



తెలుగు ప్రేక్షకులకు ఊహలు గుసగుసలాడే సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. తక్కువ సమయంలోనే మంచి సినిమాల్లో, యంగ్ స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకున్న ముద్దుగుమ్మ తెలుగుతో పాటు తమిళ్, హిందీ భాషల్లోనూ నటించడం జరిగింది. ఈ మధ్య కాలంలో తెలుగులో కంటే ఎక్కువగా తమిళ్, హిందీ భాషల్లో నటించేందుకు ఆసక్తి చూపిస్తోంది. టాలీవుడ్‌లో ఎన్నాళ్లు చేసినా ఆశించిన స్థాయిలో పెద్ద ఆఫర్లు రావడం లేదు. దాంతో బాలీవుడ్ వైపు ఈ అమ్మడు చూస్తుందా అనే టాక్ వినిపిస్తుంది. అందాల రాశి సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది.తాజాగా పిక్ డ్రెస్‌లో తన అందాన్ని చూపించడం ద్వారా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నడుము అందం చూపిస్తూ క్లీ వేజ్ షో తో చూపు తిప్పనివ్వని ఈ అమ్మడి ఫోటోలకు మంచి స్పందన దక్కింది. రెగ్యులర్‌గా రాశి ఖన్నా సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అయితే ఈసారి అంతకు మించి అందంగా ఈ అమ్మడి అందాలు ఉన్నాయంటూ అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నడుము అందం చూపించడం ద్వారా కవ్విస్తున్న రాశి ఖన్నా బాలీవుడ్‌లో మెల్ల మెల్లగా పాతుకు పోయేందుకు ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా షేర్ చేయాల్సిందిగా అభిమానులు కోరుకుంటున్నారు.గత సంవత్సరం బాలీవుడ్ మూవీ యోధతో పాటు తమిళ్ మూవీ అరణ్మైయ్ 4 సినిమాలోనూ నటించింది. ఆ సినిమాలో తమన్నాతో సమానంగా అందాల ఆరబోత చేసి ప్రేక్షకులను మెప్పించింది. ఆ తర్వాత మరో హిందీ సినిమాతో ఏడాది చివర్లో వచ్చింది. హిందీలో ఇప్పటి వరకు కమర్షియల్‌గా పెద్ద హిట్ పడకున్నా ఈ ఏడాదిలోనూ రెండు మూడు సినిమాలు చేసే అవకాశాలు వచ్చాయి. అందులో ఒకటి రెండు సినిమాలు ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయ్యిందని తెలుస్తోంది. తెలుగులో ఇంతకు ముందు వరుసగా సినిమాలు చేసిన ఈ అమ్మడు ఈ మధ్య కాలంలో కాస్త తక్కువ సినిమాలు చేస్తుంది.టాలీవుడ్‌లో ప్రస్తుతం ఈ అమ్మడు ఒకే ఒక్క సినిమా చేస్తుంది. ఆ సినిమా షూటింగ్ పూర్తి కావడానికి మరికొంత సమయం పడుతుందని తెలుస్తోంది. ఇదే సమయంలో రాశి ఖన్నా తమిళ్‌తో పాటు హిందీలోనూ బిజీగా ఉంది. ముందు ముందు రాశి ఖన్నా నుంచి తెలుగు సినిమాలు వస్తాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంతో పోల్చితే రాశి ఖన్నాకు టాలీవుడ్‌లో క్రేజ్ తగ్గింది అనిపిస్తుంది. కానీ బాలీవుడ్‌లో వరుసగా ఒకటి రెండు సినిమాలు సక్సెస్ అయితే కచ్చితంగా రాశి ఖన్నాను మళ్లీ తెలుగు ఫిల్మ్ మేకర్స్ సంప్రదిస్తారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తెలుగులో రాశి ఖన్నా మళ్లీ బిజీ కావాలని కోరుకునే వారు చాలా మంది ఉన్నారు.

# టైగర్స్ బ్యూటీ అందాన్ని చూశారా!



సోషల్ మీడియా ముద్దుగుమ్మలకు మంచి ప్లాట్ ఫామ్‌గా నిలుస్తుంది. ముఖ్యంగా హీరోయిన్‌గా ప్రయత్నాలు చేస్తున్న ముద్దుగుమ్మలకు తమ అందాలను చూపించేందుకు, తమ ప్రతిభను చూపించేందుకు మంచి ప్లాట్ ఫామ్‌గా నిలుస్తుంది. ఎంతో మంది ముద్దుగుమ్మలు కేవలం ఇన్‌స్టాగ్రామ్‌లో అందమైన ఫోటోలు, వీడియోలు షేర్ చేయడం ద్వారా హీరోయిన్స్‌గా పరిచయం అవుతున్నారు. ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న ఫౌజీ సినిమాలో నటిస్తున్న ముద్దుగుమ్మ సోషల్ మీడియా ద్వారా పరిచయం అయిన విషయం అందరికీ తెల్సిందే. అందుకే చాలా మంది సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందాల ఆరబోత చేస్తూ బ్రేక్ కోసం ఎదురు చూస్తున్నారు.అప్పట్లో మాదిరిగా ఒక్క ఛాన్స్ అంటూ స్టూడియోల చుట్టూ, నిర్మాతల చుట్టూ తిరగకుండా సోషల్ మీడియాలో తమ సత్తా చాటే విధంగా కంటెంట్ పోస్ట్ చేస్తే నిర్మాతలు వెతుక్కుంటూ వస్తారు. అందుకే చాలా మంది కొత్త హీరోయిన్స్, హీరోయిన్‌గా ఛాన్స్‌ల కోసం ఎదురు చూస్తున్న వారు ఇలా అంతా సోషల్ మీడియా ద్వారా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటారు. స్టార్ హీరోయిన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వారు తమ ఫోటోలతో ఫ్యాన్స్‌లో మరింతగా ఫాలోయింగ్ దక్కించుకుంటున్నారు. నటిగా ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో అడుగు పెడుతున్న ముద్దుగుమ్మ దేవియాని శర్మ.ఆ మధ్య వచ్చిన సేవ్ ది టైగర్స్ అనే కామెడీ వెబ్ సిరీస్‌లో కీలక పాత్రలో నటించింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటిగా కనిపించింది. హీరోయిన్‌గా ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తున్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందమైన బోటింగ్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. సేవ్ ది టైగర్ సినిమాలో చాలా పద్దతిగా కనిపించిన దేవియాని శర్మ సోషల్ మీడియాలో మాత్రం బాలీవుడ్ అందాల హీరోయిన్స్‌కి ఏమాత్రం తగ్గకుండా తన అందాన్ని చూపిస్తూ ఉంటుంది.తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోల్లో పొట్టి నెక్కర్ వేసుకుని చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయి అందాల ఆరబోత కేవలం ఈ ముద్దుగుమ్మకే సాధ్యం అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి అందాన్ని మరింతగా సోషల్ మీడియా ద్వారా ఫోటో షూట్స్ రూపంలో చూపిస్తే కచ్చితంగా ముందు ముందు అయినా ఆఫర్లు వరుసగా వస్తాయనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. నటిగా మంచి పేరును తెచ్చుకున్న ఈ అమ్మడు ముందు ముందు యంగ్ స్టార్ హీరోల దృష్టిని ఆకర్షించి సినిమా ఆఫర్లను దక్కించుకుంటుందేమో చూడాలి.

# హాలీవుడ్ రేంజ్‌లో ప్రశాంత్ వర్మ సినిమా ఆఫీస్!



యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ క్రేజ్ నేడు పాన్ ఇండియాని టచ్ చేసిన సంగతి తెలిసిందే. దర్శకుడితో అతో మొదలై హనుమాన్ తో పాన్ ఇండియా డైరెక్టర్ గా ఎదిగాడు. ఈ సినిమాతో ప్రత్యేకమైన పీసీయూ యూనివర్స్ నే క్రియేట్ చేసాడు. ఇదే యూనివర్స్ నుంచి ఎన్నో సినిమాలు రిలీజ్ కానున్నాయి. అతడు ఇన్నో వేటివ్ డైరెక్టర్ అని తొలి సినిమాతోనే ప్రూవ్ చేసాడు. అయితే అతడి ఐడియాలజీ, విజన్ కి తగ్గట్టు ఇంతవకూ ప్రశాంత్ వర్మ సొంత ఆఫీస్ అంటూ నిర్మించుకోలేదు.ఫేమస్ అయిన డైరెక్టర్లు అందరికీ ప్రత్యేకమైన కార్యాలయాలు ఉంటాయి. స్టోరీ డిస్కషన్, సినిమా కి సంబంధించిన పనులన్నీ అక్కడ నుంచే మొదలవుతుంటాయి. ఈ నేపథ్యంలో ప్రశాంత్ వర్మ ఏకంగా హాలీవుడ్ రేంజ్ విజన్ తోనే తన కార్యలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసం ఏకంగా కాచిగూడ ప్రాంతాన్నే అడ్డగా చేసుకున్నట్లు సమాచారం. కాచిగూడలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్‌ల పర్యవేక్షణలో పెద్ద భవనాన్ని తన ఆఫీస్ గా మలుస్తున్నట్లు తెలిసింది.ప్రపంచ స్థాయి సౌకర్యాలతో పాటు, సినిమాకి సంబంధించి ఏ టూ జెడ్ ప్రతీది అక్కడ నుంచి ఆపరేట్ అయ్యేలా అడ్వాన్స్ టెక్నాలజీతో రూపొందిస్తున్నాడుట. స్టోరీ డిస్కషన్ దగ్గర నుంచి సెట్స్ కి వెళ్లే వరకూ ప్రాజెక్ట్ కి సంబం ధించిన పనులన్నీ అదే ఆఫీస్ లో పూర్తయ్యేలా ఆఫీస్ రూపొందుతుందిట. మరో పని కోసం జూబ్లీహిల్స్, బంజారా హల్స్, చెన్నై, ముంబై అంటూ తిరగకుండా తన ఐడియాలజీ, విజన్ కి తగ్గట్టు అన్ని సౌకర్యాలు ఒకే చోట ఉండేలా దగ్గరుండి సిద్ధం చేయిస్తున్నాడుట.రైటర్ల టీమ్, విఎఫ్ ఎక్స్ టీమ్, పీవీసీయూ ఉద్యోగులు ఇలా అందర్నీ ఒకే తాటిపై కి తీసుకొచ్చి అక్కడ నుంచి పని చేయించేలా వాళ్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆఫీస్ సిద్ధం చేయిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే ఈ రేంజ్ లో ఆఫీస్ ఇంత వరకూ టాలీవుడ్ లో ఏ డైరెక్టర్ కి లేదు. టాలీవుడ్ లో ఖరీదైన సినిమా ఆఫీస్ ఏది అంటే? వెంటనే పూరి జగన్నాధ్ కేవ్ గుర్తొస్తుంది. ఆయన ఆ కేవ్ కోసమే కోట్ల రూపాయలు ఖర్చు చేసారు. హౌస్ కం ఆఫీస్ గా దాన్ని తీర్చిదిద్దారు. ఇప్పుడా కేవ్ ని మించే ప్రశాంత్ వర్మ సినిమా ఆఫీస్ ముస్తాబవుతున్నట్లు తెలుస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM